PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper




విజయవాడ, హైదరాబాద్ ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు సంపుటి : 01 సంచిక : 169 సోమవారం , సెప్టెంబర్ 21 , 2026 , పేజీలు - 8 వెల : 3 /-

### విద్యాశాఖలో రాజకీయాలకు చోటులేదు

## నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్ అమలు

- కాకినాడ జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటించారు. కాకినాడ రూరల్ అచ్చంపేటలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో నిర్వహించిన "భారతీయం" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.




**అమరావతి, సెప్టెంబర్ 20:** క్లాస్‌రూమ్ నుంచే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్. సాంకేతికతకు భారతీయ విలువలు జోడిస్తే ప్రపంచ విజేతలుగా ఎదగవచ్చని చెప్పారు. విద్యాశాఖలో రాజకీయాలకు చోటు లేకుండా 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.కాకినాడ జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటించారు. కాకినాడ రూరల్ తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో నిర్వహించిన భారతీయం కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొనడానికి వచ్చిన లోకేశ్?కి ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఘన స్వాగతం పలికారు.విలువల విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం : విద్యార్థులు ఆలపించిన వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థులను మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, అంబేద్కర్, అబ్దుల్ కలామ్, విశ్వేశ్వరయ్య తదితరుల పాత్రలను విద్యార్థులు ప్రదర్శించారు. వారి దేశభక్తి సందేశాలు ఆకట్టుకున్నాయి. చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతిక విలువలు, దేశభక్తిపై సందేశం ఇచ్చారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో ముచ్చటించారు. లోకేశ్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దేశభక్తి, త్యాగధనుల స్ఫూర్తి, విలువల విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సాంకే తికతకు భారతీయ విలువలు తోడైతే, ప్రపంచ విజేతలుగా ఎదగొచ్చని పిల్లల్లో చిన్నప్పటి నుంచే పెద్దలను, మహిళలను గౌరవించడం గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం నేర్పించాలని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన సంస్కరణలను ప్రస్తావించిన మంత్రి లోకేశ్ ఈ ఏడాది లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఇంటర్‌లోనూ పది వేల అడ్మిషన్లు పెరిగాయన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. నైతిక విలువలు కూడా తోడైతే ఏపీ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేశంలోనే ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు.

### వీధిలో నడిచే ఆడపిల్లను వేధించే

## సాహసం ఎవరైనా చేస్తారా?



**ఉత్తరప్రదేశ్ :** వేధించే సాహసం ఎవరూ చేయరని, అలా చేయడానికి ప్రయత్నించే వ్యక్తి తన మరణ శాసనంపై తానే సంతకం చేసుకున్నట్లు అవుతుందని హెచ్చరిం చారు. ఆదివారం లఖ్‌నవూలో జరిగిన ఉత్తరప్రదేశ్ పోలీస్ శాఖలో కొత్తగా చేరిన సిబ్బందికి నియామక పత్రాల అందజేత అధికారిక కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు. శాంతిభద్రతల విషయంలో కఠిన విధా నంతో నేరస్థుల్లో భయాన్ని కలిగించి ందని చెప్పారు. యూపీ పోలీసు వ్యవస్థ దేశవ్యాప్తంగా అధ్యయనం చేయదగిన ఒక పరిపాలనా నమూనాగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. "ఈ రోజుల్లో, వీధిలో నడిచే ఒక ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? ఎవరైనా అలా చేస్తే దాని పర్యవసానాలు ఏమిటో వారికి తెలుసు. ఒకవేళ ఆ పర్యవసానాలు ఏమిటో వారికి తెలియకపోతే, వారు తమ మరణ శాసనంపై తామే సంతకం చేసుకుంటున్నారని అర్థం చేసుకోవచ్చు. దీని గురించి వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే యూపీ పట్ల ప్రజల దృక్పథంలో వచ్చిన మార్పునకు, ఈ కొత్త ఇమేజ్‌ను రూపొందించడానికి యూపీ పోలీసులే స్వయంగా కృషి చేశారు." తన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయిందని సీఎం యోగి వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లో అల్లర్లు అనేవి గతంలో మాటగా మారిపోయాయని అన్నారు. "యూపీలో అల్లర్లు జరగడం లేదా? అశాంతి లేదా? అని కొందరు అడుగుతుంటారు. లేదు, ఇప్పుడు అల్లర్లు జరగడం లేదు. అల్లర్లు ఎలా ఉండేవో ప్రజలు మర్చిపోకూడదనే ఉద్దేశంతో అప్పుడప్పుడు కేవలం 'మాక్ డ్రిల్స్' మాత్రమే నిర్వహిస్తుంటాం! అని వారికి చెబుతాను." ముఖ్యమంత్రి అన్నారు.

### వినాయక నిమజ్జనాల్లో డీజే సౌండ్స్‌కు

## నో పర్మిషన్



**పశ్చిమగోదావరి జిల్లా, సెప్టెంబర్ 20 :** వినాయకుని నిమజ్జనాల్లో డీజే పర్మిషన్ ఇవ్వాలంటూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తెలుగు దేశం పార్టీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజును కొంతమంది యువకులు (ఆదివారం) కలిశారు. అయితే, ఉండి నియోజకవర్గంలో వినాయక నిమజ్జనాల్లో డీజే సౌండ్స్‌కు నో పర్మిషన్ ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే, ఆంధ్రజ్యోతి పేపర్‌ను ఆ యువకులకు ఇచ్చి 'డీజే సౌండ్స్‌కు ఆగిన గుండె' కథనాన్ని రఘురామ చదివించారు. ఈ క్రమంలో డీజే సౌండ్స్ లేకుండా వినాయక చవితి నిమజ్జనం చేసుకుంటామని యువకులు తెలిపారు. డీజే సౌండ్స్‌కు ఎంతోమంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని రఘురామ ఆవేదన వ్యక్తం చేశారు. సౌండ్ పొల్యూషన్ లేకుండా వినాయక నిమజ్జనాలు చేసుకోవాలని రఘురామకృష్ణంరాజు సూచించారు.

### వైసీపీ ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దు: డీఎస్సీ స్పోర్ట్స్ కోటా టీచర్లు



**విజయవాడ, సెప్టెంబర్ 20 :** మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులు (ఆదివారం) విజయవాడలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు అభ్యర్థులు మాట్లాడారు. ఉద్యోగాలు సంపాదించేందుకు తాము పడిన కష్టాల గురించి పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. తమపై అనవసరంగా నిందలు మోపవద్దని ఆవేదనవ్యక్తంచేశారు.'రాజకీయ స్వార్థం కోసం తమ జీవితాలను బలి చేయకండి. మా ఆటలు, మా చదువుకు సంబంధించిన అన్ని విషయాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయి. ఎవరైనా సరే స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన మా వివరాలను పరిశీలించవచ్చు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో మేము పాల్గొన్నాం. టెట్ రాయకుండా ఒక్కరికి కూడా ఉద్యోగం రాలేదు. వాస్తవాలకు విరుద్ధంగా మాపై కొంతమంది బురద జల్లుతున్నారు' అని ఉపాధ్యాయులు తెలిపారు.

### స్వాతంత్ర్య సంగ్రామం గత చరిత్ర కాదు..

## మన వారసత్వ సంపద

- త్యాగధనుల చరిత్రను తెలుసుకున్నప్పుడే దేశభక్తి పెరుగుతుందని వెల్లడి
- భారతీయం అనే పదం స్వాతంత్ర్య ఉద్యమ సమయంలోనే పుట్టిందని గుర్తుచేసిన చాగంటి



**అమరావతి, సెప్టెంబర్ 20:** దేశ స్వాతంత్ర్య సంగ్రామం అనేది కేవలం గడిచిపోయిన చరిత్ర కాదని, అది తరతరాలకు అందించాల్సిన మనందరి వారసత్వ సంపద అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వేచ్ఛ విలువను ప్రతి ఒక్కరూ గుర్తించి, దాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన 'భారతీయం' కార్యక్రమంలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చాగంటి మాట్లాడుతూ.. "ఒక తండ్రి తన జీవితాంతం కష్టపడి ఆస్తులు సంపాదించి పిల్లలకు ఇస్తాడు. ఆ సంపద వెనుక తన శ్రమ, త్యాగం ఉన్నాయని పిల్లలు గ్రహించాలని కోరుకుంటాడు. లేదంటే ఆ సంపదను నిలబెట్టుకోలేరని భయపడతాడు. మన స్వాతంత్ర్యం కూడా అలాంటిదే. ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మనకు ఈ స్వేచ్ఛను అందించారు. కేవలం ఆ స్వేచ్ఛను అనుభవించడమే కాదు, దాని వెనుక ఉన్న త్యాగాల విలువను అర్థం చేసుకుని, దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు.'భారతీయం' స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో పుట్టిన పదం

"భారతీయం అనే మాట ఇప్పుడు పుట్టింది కాదు. స్వాతంత్ర్య పోరాట సమయంలో, సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం జరిగినప్పుడు పుట్టింది. 'భారతదేశం గురించి నిర్ణయాలు భారతీయులే తీసుకోవాలి','సైమన్ గో బ్యాక్' అనే నినాదాలతో ప్రజలు ఉద్యమించారు. భారతీయం లేని సైమన్ మాకు వద్దంటూ నినదించారు. అప్పుడే ఈ పదం ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇలాంటి విషయాలను మనం నిరంతరం చర్చించుకుంటూ ఉండాలి. అప్పుడే పిల్లలకు మన చరిత్రపై అవగాహన, దేశంపై భక్తి కలుగుతాయి. లేదంటే నైతిక విలువలు నశించిపోతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

### గొడ్డలి పార్టీని ఆదరించడమంటే విషపామును

## పెంచి పోషించడమే




**పాలకొల్లు, సెప్టెంబర్ 20:** అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను వంచిస్తూ చలామణి అవుతున్న గొడ్డలి పార్టీని రాజకీయాల నుంచి తరిమికొట్టాలని ప్రజలకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. మహిళలను అవహేళనగా కించపరుస్తున్న గొడ్డలి పార్టీ నాయకులను వారే నిలదీయాలని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీని ఆదరించడమంటే.. విషపామును పెంచి పోషించడమేనని మండిపడ్డారు. ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆయన మాట్లాడుతూ.. పాలకొల్లు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కష్టపడి నిధులు తీసుకు వస్తున్నట్లు తెలిపారు.గొడ్డలి పార్టీ పాలనలో పాలకొల్లు నియోజకవర్గం ఒక్క రూపాయి అభివృద్ధికి కూడా నోచుకోలేదని గుర్తు చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా తీర్చేలా రూ. 200 కోట్ల నిధులు తీసుకు వచ్చి పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ ఆ పనిని రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ విజ్జేశ్వరం నుంచి గోదావరి జలాల మంచినీటి పథకాన్ని పునరుద్ధరించి పనులు చేపట్టామని గుర్తు చేశారు.టిడ్కో గృహాలను లబ్ధిదారుల పేరుతో తాకట్టి పెట్టి, పాలకొల్లులోనే రూ.160 కోట్ల నిధులను దారి మళ్ళించింది నాటి గొడ్డలి పార్టీ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్ళను, మరో రెండు నెలల్లోగా లబ్దిదారులకు అప్పగించేలా నిర్మాణ పనులు జరుగుతున్నాయని చెప్పారు.

### వైసీపీ నేతల తీరు మార్చుకోకపోతే ప్రజల

## ఛీత్కారానికి గురికాక తప్పదు



**నెల్లూరు జిల్లా, సెప్టెంబర్ 20 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు తనపై చేసేవి చెత్త ఆరోపణలని ధ్వజమెత్తారు. నెల్లూరు జిల్లాలోని దొంతాలి లెగసీ వేస్ట్ ప్లాంటును మంత్రి నారాయణ (ఆదివారం) పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. చెత్తని కాలుస్తున్నారని వైసీపీ నేతలు అవివేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చదువుకున్న వారు కూడా అజ్ఞానంతో మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. చెత్తకుప్పలో బయోగ్యాస్ తయారై మంటలు వస్తాయని తెలిపారు. మిథైన్ 65 శాతం ఉండటంతో ఈ చెత్త తగలపడుతోందని చెప్పుకొచ్చారు.ప్రజలను తప్పుదారి పట్టించేందుకే వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి నారాయణ ఆగ్రహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు జగన్ అండ్ కో కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. దుయ్యబట్టారు. విద్యాసంస్థల టర్నోవర్ ఏడాదికి రూ.2500 కోట్లు అని వెల్లడించారు. 2024కి దాన్ని రూ.6500 కోట్ల టర్నోవర్‌కి పెంచి తన పిల్లలకు అప్పగించానని తెలిపారు.

### డీఎస్సీపై మాట్లాడే జగన్.. మద్యం వ్యవహారంపై

## ఎందుకు మాట్లాడరు



**అమరావతి, సెప్టెంబర్ 20:** వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన కల్తీ మద్యం ఘటనలకు బాధ్యత వహించాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కె. పార్థసారథి డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీపై గంటల తరబడి మాట్లాడుతున్న జగన్ మద్యం వ్యవహారంపై ఎందుకు మాట్లాడరని? ఆయన సూటిగా ప్రశ్నించారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ప్రజలకు సమాధానం చెప్పాలని వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఆదివారం రాజధాని అమరావతిలో మంత్రి పార్థసారథి విలేకర్లతో మాట్లాడుతూ.. మద్యం విక్రయాల్లో పారదర్శకతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.నాణ్యమైన మద్యం అందించేందుకు ప్రతి దశలో నాణ్యత పరీక్షలు చేపడుతున్నామని వివరించారు. కల్తీ మద్యాన్ని అరికట్టేందుకు 'ఏపీ ఎక్సైజ్ సురక్ష'ను తీసుకువచ్చామని గుర్తు చేశారు. రాష్ట్రంలో 13 రకాల పరీక్షలతో మద్యం నాణ్యత పరిశీలిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌడ సోదరులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం విధానంలో రూ.3,200 కోట్ల అక్రమాలు జరిగాయని విమర్శించారు.మద్యం కుంభకోణానికి తాడేపల్లి ప్యాలెస్ నుంచే విధివిధానాలు ఖరారయ్యాయని ఆయన చెప్పారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తులో మద్యం కుంభకోణానికి సంబంధించిన వాస్తవాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించిన అంశాలపై సమాధానం చెప్పాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. ఈ కేసులో వాస్తవాలు బయటపెట్టిన అధికారిపై మానసిక స్థితి బాగో లేదంటూ వేయడం సరికాదని పేర్కొన్నారు.

# కేసీఆర్, రేవంత్ నయా నిజాంలు.. ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా ఈ రెండు పార్టీలు అడ్డుకున్నాయని ధ్వజమెత్తారు. 'అసెంబ్లీలో నీవు కొట్టినట్లు చెయ్యి.. నేను ఏడ్చినట్లుగా చేస్తా అన్నట్లుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు డ్రామాలు చేశారు' అని ఎద్దేవా చేశారు. వీరి డ్రామాలు ఒకేరకంగా ఉన్నాయని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు తెలంగాణ అభివృద్ధి పట్టదని ఆగ్రహించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు బుల్లెట్ ప్రూఫ్ బస్సులో బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లకు వెళ్లడం అవసరమా.? అని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగం తప్ప ఏమి లేదని అన్నారు. (ఆదివారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. దానం నాగేందర్‌కు బై ఎలక్షన్ అచ్చివచ్చినట్లుగా ఎక్కడ లేదు. భూముల రికార్డులన్నీ ప్రభుత్వం దగ్గర ఉన్నాయి కదా.. మళ్లీ వెళ్లి చూడటం ఎందుకని రఘునందన్ రావు నిలదీశారు. దానం నాగేందర్‌కు బై ఎలక్షన్ అచ్చివచ్చినట్లుగా ఎక్కడ లేదని చెప్పారు. ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని.. ఒకే తాను ముక్కలని విమర్శించారు. ప్రజలను పీడించిన నిజాం తరహాలోనే కేసీఆర్, రేవంత్‌రెడ్డి పాలన ఉందని ఆగ్రహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో నిజాంను పొగిడిన కేసీఆర్, రేవంత్ వీడియోలను రఘునందన్ రావు ప్రదర్శించారు. కేసీఆర్ లెక్కాపత్రం లేకుండా నిజాంను పొగిడారని మండిపడ్డారు. ఆదివాసీ బిడ్డలను ఇబ్బంది పెట్టింది ఎవరు.? అని ప్రశ్నించారు. రేవంత్, కేసీఆర్ ఇద్దరు ఎంఐఎంకు మద్దతుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఓల్డ్‌సిటీకి వెళ్లి ఇద్దరు మజ్లిస్‌ను పొగుడుతూనే ఉన్నారని ఎద్దేవా చేశారు. నిజాం సర్కార్ కొలువుల్లో 90 శాతం ముస్లింలే ఉండేవారని తెలిపారు. మహిళలతో దారుణ ంగా బతుకమ్మలు ఆడించిన నిజాం గొప్పవారని కేసీఆర్, రేవంత్ పొగుడుతున్నారా.? అని ప్రశ్నించారు.బైరాన్‌ప ల్లి ఘటనకు కారణమైన నిజాం ఎలా గొప్పవా రు.?. .బైరాన్‌పల్లి ఘటనకు కారణమైన నిజాం ఎలా గొప్పవారు.? అని రఘునందన్ రావు నిలదీశారు. శాసనసభలో నిజాంను పొగడటా నికి ఆ ఇద్దరికి సిగ్గు లేదా.? అని ఎద్దేవా చేశారు. నిజాం గొప్పవారైతే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చేసిన ఆపరేషన్ పోలో తప్పా.? అని ప్రశ్నించారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరు నయా నిజాంలు అని వ్యగ్యంగా మాట్లాడారు. నయా నిజాంలను తరిమికొట్టేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించా రు. దాశరథి చెప్పిన నిజాం రాజు తరతరాల బూజు అన్నది తప్పా.? అని నిలదీశారు. కొమురం భీమ్, రాంజీ గోండు చేసిన ఉద్యమాలు తప్పా.? అని ప్రశ్నించారు. నిజాం మీద బాంబులు వేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ.. నారాయణ రావు పవార్ పోరాటం తప్పా.? అని అడిగారు. రామానంద తీర్థ, ఆర్య సమాజ్ చేసిన పోరాటాలు అర్థం లేనివా.? అని ప్రశ్నించారు. నేడు కేసీఆర్ వెంట, నేడు కాంగ్రెస్ వెంట నడిచిన తోకపార్టీ కమ్యూనిస్ట్ పార్టీ అని ఎద్దేవా చేశారు. అన్ని విషయాలను ప్రజలు గమనిస్తు న్నారని రఘునందన్ రావు పేర్కొన్నారు.

## సూర్యాపేటలో ఘోర ప్రమాదం.. కారులో సజీవదహనమైన వైద్యుడు



**సూర్యాపేట:** డివైడర్‌ను ఢీకొట్టి కారులో చెలరేగిన మంటలు ఖమ్మం న్యూరో సర్జన్ కాసకుర్తి జగదీశ్ సజీవదహనం తలుపులు లాక్ అవ్వడంతో బయటకు రాలేకపోయిన వైద్యుడు సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి, అందులో ప్రయాణిస్తున్న ప్రముఖ న్యూరో సర్జన్ సజీవదహనమయ్యారు. ఈ విషాద ఘటన పిల్లలమర్రి శివారులోని హైదరాబాద్-ఖమ్మం జాతీయ రహదారిపై జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో న్యూరో సర్జన్‌గా పనిచేస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీశ్, తన కారులో ఖమ్మం వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పిల్లలమర్రి వద్దకు రాగానే ఆయన ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు కారు మొత్తం వ్యాపించడంతో డోర్లు లాక్ అయ్యాయి. దీంతో డాక్టర్ జగదీశ్ బయటకు వచ్చే అవకాశం లేకపోయింది. అగ్నిగోళంలా మారిన కారులో ఆయన మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవదహనమయ్యారు. రహదారిపై వెళ్తున్న ఇతర వాహనదారులు ఈ దృశ్యాన్ని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు, కాంగ్రెస్ వాళ్లు చేసే దానికి తేడా లేదు



**హైదరాబాద్:** తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీజేపీ లకు చెరో 8 ఎంపీ స్థానాలు ఇచ్చారు. కాంగ్రెస్ ఎంపీలు ప్రైవేటు వ్యక్తుల ఆస్తులపై దాడులు చేస్తున్నారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ హరీష్ రావు ప్రైవేటు ప్రాపర్టీపై దాడి చేయడానికి వెళ్లారు. కాంగ్రెస్ వాళ్లు చెప్పి మరీ వెళ్తుంటే డీజీపీ ఏం చేస్తున్నారు. ఎంపీలు చేయాల్సిన పని ఇదేనా...? అని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అరికెపూడి గాంధీ అనే ఎమ్మెల్యే పోలీసుల సహాయంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని చంపడానికి వెళ్లారు. పోలీసు బందోబస్తుతో హరీశ్ రావు పొలాలకు కాంగ్రెస్ వాళ్లను పంపించారు. సీఎం ప్రైవేటు ఆస్తుల వద్దకు వెళ్తే ఊరుకుంటారా..? ప్రజలు మిమ్మల్ని అధికార పీఠం మీద కూర్చోబెట్టింది ఇందుకేనా..? తెలంగాణలో భూ దందా నడుస్తోంది . తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతున్నారన్నారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పార్లమెంట్ నియోజకవర్గం గద్వాలలో కులాంతర వివాహం చేసుకున్నందుకు దళిత కుటుంబంపై దాడి జరిగింది. ట్రాన్స్ జెండర్లకు, కాంగ్రెస్ వాళ్లు చేసే దానికి తేడా లేదు. ట్రాన్స్ జెండర్లు కనీసం పోలీసులు చెప్పింది పాటిస్తున్నారు. ఎంపీలకు కేంద్ర ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తోంది. ఒక్కో ఎంపీకి 8 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ప్రతి సంవత్సరం రూ.5 కోట్లు ఎంపీ ల్యాడ్స్ కింద నిధులు ఇస్తుంది.

## కేటీఆర్.. కోట్ల ఆస్తులు మీకు ఎలా వచ్చాయి: ఎంపీ చామల సూటి ప్రశ్న

**రంగారెడ్డి:** తెలంగాణ రాజకీయాల్లో భూములు, ఫామ్‌హౌస్‌ల వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుకు సంబంధించినవిగా ఆరోపిస్తున్న అజీజ్ నగర్ భూములను కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల బృందం ఆదివారం ఫీల్డ్ విజిట్ చేపట్టింది. ప్రజా భవన్ నుంచి బయలుదేరిన నేతలు తొలుత అజీజ్ నగర్‌లోని ఫామ్‌హౌస్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మొయినాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి సంబంధించిన ఫామ్‌హౌస్ ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఈ బృందంలో ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ యాదవ్, మల్లు రవి, ప్రభుత్వ విప్‌లు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. 'సిద్ధిపేట రంగనాయక్ సాగర్‌లో బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. సిద్దిపేటలో లావోని పట్టా భూములను ఆయన బదిలీ చేసుకున్నారు. నేడు అజీజ్ నగర్ ఫీల్డ్



విజిట్‌కి వచ్చాము. తమ ఆస్తులు పూర్వీకుల నుంచి వచ్చాయని కేటీఆర్ అంటున్నారు. తాము ఆగర్భ కోటీశ్వరులమని ఆయన చెబుతున్నారు. వారిది చింతమడక.. ఫామ్‌హౌస్‌లు ఉన్నవి జన్వాడ, ఎర్రవల్లి, అజీజ్ నగర్. ఈ ఆస్తులన్నీ మీ తాతల ఆస్తులని చెబుతున్నారా?.. మేము డైవర్షన్ పాలిటిక్స్ చేయడం లేదు. సీఎం రేవంత్ ఆన్ రికార్డ్ శాసనసభలో చెప్పిన అంశాలను ప్రజలకు చెబుతున్నాం. జీవో 111 రూల్స్‌ను తుంగలో తొక్కి జన్వాడ, అజీజ్ నగర్‌లో నిర్మాణాలు చేశారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద 300 ఎకరాల అసైన్డ్ భూమి ఉంది. గత పదేళ్లుగా దళితులకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదు?, దోచుకోవాలనే ఉద్దేశంతోనే పట్టాలు ఇవ్వలేదు. పేద ప్రజలను అడ్డుపెట్టుకు ని సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని కేసీఆర్ భావించారు. మీ ఆస్తుల వివరాలు అఫిడవిట్‌లో ఎందుకు వెల్లడించలేదు?. కేటీఆర్.. ఎమ్మెల్యేగా మీ జీతం ఎంత?. మీకు కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయి?. 1,600 మంది బలిదానంతో కోట్ల ఆస్తులు కూడబెట్టారు. మేము ప్రైవేట్ ప్రాపర్టీస్ వద్దకు వెళ్లడం లేదు.. మేము అడిగే వాటికి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు సమాధానం

## ఏపీ, తెలంగాణలో దసరా సెలవులపై క్లారిటీ వచ్చేసింది



**హైదరాబాద్ :** ఏపీ, తెలంగాణలోని విద్యార్థుకు భారీ శుభవార్త అందింది. దసరా సెలవుల లిస్టును తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. తెలంగాణలో ఒకలా.. ఏపీలో మరోలా సెలవులు ఉన్నాయి. ఈ మేరకు విద్యాశాఖలు దసరా సెలవుల లిస్టును విడుదల చేశాయి. దసరా వస్తుందంటే చాలు.. ముందుగా సెలవుల గురించే ఎక్కువ చర్చ జరుగుతూ ఉంటాయి. విద్యార్థులు పండుగ సెలవుల కోసం ఎదురుచూస్తుంటారు. సెలవుల్లో తమ సొంతూర్లకు వెళ్లి కుటుంబంతో సరదాగా గడుపుతుంటారు. ఏపీ, తెలంగాణలో విద్యాసంస్థలకు దసరా సెలవులు ఎప్పటినుంచి ఎప్పటివరకు అనేది ఇప్పుడు చూద్దాం. ఏపీ, తెలంగాణలో దసరా సెలవులు ఇవే..తెలంగాణలో మొత్తం 13 రోజుల పాటు దసరా సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. దసరాతో పాటు బతుకమ్మ కూడా వస్తుండటంతో ఎక్కువ రోజులు సెలవులు ఇచ్చింది. అక్టోబర్ 10 నుంచి అక్టోబర్ 22 వరకు దసరా సెలవులు ప్రకటించారు. విద్యాసంస్థలకు చివరి వర్కింగ్ డే అక్టోబర్ 9. ఆ తర్వాత సెలవుల అనంతరం అక్టోబర్ 23వ తేదీనుంచి విద్యాసంస్థలు తిరిగి తెరుకుంటాయి. సెలవులు వర్తిస్తాయి. తప్పనిసరిగా అన్ని సంస్థలు వీటిని అమలు చేయాల్సి ఉంటుంది. ఇక ఏపీ విషయానికొస్తే.. 10 రోజుల పాటు విద్యా సంస్థలకు సెలవులు వచ్చాయి. 2026-27 విద్యా క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 12 మొదలవుతాయి. అక్టోబర్ 21 వరకు మొత్తం 10 రోజుల పాటు సెలవులు కొనసాగుతాయి. ఏపీ, తెలంగాణలో సెలవులు భిన్నంగా ఉన్నాయి. అయితే క్రైస్తవ, మైనార్టీ విద్యాసంస్థలకు సంబంధించి సెలవులు భిన్నంగా ఉంటాయి. బతుకమ్మ పండుగ ఎప్పుడంటే..ఈ సారి అక్టోబర్ 20వ తేదీన దసరా పండుగ వస్తోంది. ఇక బతుకమ్మ కూడా ఇదే తేదీలో వస్తోంది. అక్టోబర్ 11న బతుకమ్మ ప్రారంభం కానుండగా.. అక్టోబర్ 18వ తేదీన సద్దుల బతుకమ్మ జరగనుంది. తెలంగాణ ప్రజలు బతుకమ్మను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటారు. ఇక తెలంగాణలో అక్టోబర్ 1 నుంచి 9 వరకు విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు జరుగుతాయి. ప్రాథమిక తరగతుల విద్యార్థులకు అక్టోబర్ 5 నుంచి 9 వరకు, 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు అక్టోబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తారు. సెలవుల నుంచి వచ్చిన తర్వాత ఫలితాలు వెల్లడించనున్నారు. ఎాూ-2 పరీక్షలు 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు వచ్చే ఏడాది ఏప్రిల్ 9 నుండి ఏప్రిల్ 19 వరకు నిర్వహిస్తారు. పదో తరగతి ప్రీ-ఫైనల్స్ పరీక్షలు ఫిబ్రవరి 28 నాటికి పూర్తి కానున్నాయి. దసరా సెలవులకు ముందే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలు పూర్తి చేస్తుంది.

## కరీంనగర్ జిల్లాలో రెచ్చిపోయిన దొంగలు.. రెండు ఎస్బీఐ ఏటీఎంల చోరీ.



**కరీంనగర్:** జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున దొంగలు రెచ్చిపోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఏటీఎంలే లక్ష్యంగా వరుస చోరీలకు పాల్పడ్డారు. పోలీసులకు సవాల్ విసిరేలా పక్కా ప్లాన్‌తో దొంగతనాలు చేశారు. ఒక చోట సీసీ కెమెరాలను ధ్వంసం చేయగా, మరో చోట లేడీ గెటప్‌లో వచ్చి సీసీటీవీ కెమెరాలపై స్ప్రే కొట్టి మరీ నగదు ఎత్తుకెళ్లారు. కరీంనగర్ జిల్లా దురిషేడ్‌లో ఎస్బీఐ ఏటీఎంను ముగ్గురు దుండగులు టార్గెట్ చేశారు. తెల్లవారుజామున సు మారు 3 గంటల సమయంలో స్కార్పియో వాహనంలో వచ్చిన దొంగలు ఏటీఎంలోకి చొరబడ్డారు. ముందుగా అక్కడి సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత గ్యాస్ కట్టర్ సాయంతో క్యాష్ మిషన్‌ను కట్ చేసి అందులోని నగదును దోచుకున్నారు. చోరీ అనంతరం దుండగులు స్కార్పియో వాహనంలో అక్కడి నుంచి పరారయ్యారు.

## తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక మార్పులు.. మూడు జిల్లాలకు కొత్త అధ్యక్షులు



**రంగారెడ్డి జిల్లా :** తెలంగాణ కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం దిశగా పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మూడు జిల్లా కాంగ్రెస్ కమిటీలకు (డీసీసీ) నూతన అధ్యక్షులను నియమించింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ నియామక ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా చిగిరింత పారిజాత, సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా పటోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షుడిగా ఎండీ ముస్తఫా నియమితులయ్యారు. హైదరా బాద్ మహానగరానికి సమీపంలో ఉండే రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలు రాజకీయంగా అత్యంత కీలకమైనవి కాగా, రామగుండం ప్రధాన పారిశ్రామిక ప్రాంతం కావడంతో పార్టీ ఇక్కడ ప్రత్యేక దృష్టి సారించింది. దేశవ్యాప్తంగా పార్టీని జిల్లా స్థాయిలో బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ చేపట్టిన పునర్వ్యవస్థీకరణ చర్యల్లో భాగంగానే ఈ నియామకాలు జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## '120' స్పీడ్?తో గాల్లో కలుస్తున్న ప్రాణాలు – ఓఆర్ఆర్ ఎక్కితే దిగుతామన్న గ్యారెంటీ లేదు!



**హైదరాబాద్ :** అజాగ్రత్త, అతి వేగం, నిర్లక్ష్యం ఔటర్ రింగ్ రో డ్డు (ఓఆర్ఆర్)పై వరస ప్రమాదాలకు కారణ మవుతున్నాయి. మేడ్చల్, శామీర్‌పేట, కీసర, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో ఓఆర్ఆర్ 35 కిలోమీటర్లు విస్తరించి ఉంది. వీటిలో ముఖ్యంగా 9, 7, 6 ఎగ్జిట్ల పరిధిలో ఓఆర్ఆ ర్‌పైకి వచ్చే వాహనాలు ఎప్పటికప్పుడు ప్రమా దాలకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రోడ్డెక్కితే తిరిగొస్తామో లేదో అనే భయం వాహా నదారుల్లో నెలకొంది. వేగానికి తోడు నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలుఈ సంవత్సరం ప్రారంభమయినప్పటి నుంచి నేటి వరకు 9 నెలల వ్యవధిలో ఓఆర్?ఆర్?పై 28 ప్రమాదా లు జరిగాయి. ఈ ఘటనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల సంఘటనల ను పరిశీలిస్తే మరమ్మతులకు గురైన వాహనాలు రహదారి పక్కన నిలపడం వల్లే ప్రమాదా లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వెనక నుంచి వేగంగా వస్తున్న వాహనాలు నిలిచి ఉన్న వాహనాలను ఢీ కొనడంతోనే అనేక మంది మరణిస్తున్నట్లు తెలుస్తోంది. ఇంకో వైపు డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో నిద్ర మత్తులోకి జారుకోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా ఓఆర్?ఆర్?పై వేగాన్ని 120 కి.మీలకు పెంచడంతో అంతే వేగంగా ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా వాహనాలను రహదారి పక్కన నిలిపే విషయంలో భద్రతా చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. వాహనాలను వేగంగా నడపటంతో ప్రమాదాలుఓఆర్ఆర్‌పై కొన్నిసార్లు వేగంగా నడుపుతున్న లారీలను అకస్మాత్తుగా నిలపడం వల్ల కూడా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మరోవైపు గచ్చిబౌలి నుంచి శంషాబాద్? విమానాశ్రయానికి ఓఆర్ఆర్‌లో వెళ్తున్న కొందరు, వేగంగా కార్లను, వాహనాలను నడపడంతో ప్రమాదాలకు కారణమవుతున్నారు. కొన్నిచోట్ల సర్వీస్? రోడ్డు నుంచి ఔటర్ రింగ్ రోడ్డులోకి వచ్చేటప్పుడు వాహదారులు సిగ్నల్? వ్యవస్థను ఉపయోగించకుండా దూసుకురావడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఔటర్ ప్రాంతంలో చెట్ల నరికివేత సమయంలో సంబంధిత హెచ్చరిక వ్యవస్థలను కూడా వినియోగించడం లేనట్లు వాహనదారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైవే సిబ్బంది రోడ్డు పక్కన వాహనాలను నిలిపి ఉంచడం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది. ఎక్కువ ప్రమాదాలు అక్కడేఈ సంవత్సరం మార్చి నెలలో మేడ్చల్ జిల్లా శామీర్‌పేట ఓఆర్ఆర్ ఎగ్జిట్-7 దగ్గర కొందరు రోడ్డు పక్కన తమ వాహనాలను నిలిపి భోజనం చేస్తున్నారు. వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ మార్గంలోని ట్రామా కేర్? సెంటర్ల పరిధిలోనే నిత్యం ప్రమాదాలు జరుగుతాయని అక్కడి సిబ్బంది, స్థానికులు చెబుతున్నారు.

# విద్యాశాఖలో రాజకీయాలకు చోటులేదు - 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' అమలు

**కాకినాడ :** క్లాస్‌రూమ్ నుంచే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్. సాంకేతికతకు భారతీయ విలువలు జోడిస్తే ప్రపంచ విజేతలుగా ఎదగవచ్చని చెప్పారు. విద్యాశాఖలో రాజకీయాలకు చోటు లేకుండా 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కాకినాడ జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటించారు. కాకినాడ రూరల్ తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో నిర్వహించిన భారతీయం కార్యక్రమ ంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొనడానికి వచ్చిన లోకేశ్‌కి ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే చిన్నరాజప్ప, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. విలువల విద్యపై విద్యార్థులకు దిశానిర్దేశం : విద్యార్థులు




ఆలపించిన వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. విద్యార్థులను మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ పటేల్, లాల్‌బహదూర్ శాస్త్రి, అంబేద్కర్, అబ్దుల్ కలామ్, విశ్వేశ్వరయ్య తదితరుల పాత్రలను విద్యార్థులు ప్రదర్శించారు. వారి దేశభక్తి సందేశాలు ఆకట్టుకున్నాయి. చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతిక విలువలు, దేశభక్తిపై సందేశం ఇచ్చారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ విద్యార్థులతో ముచ్చటించారు. లోకేశ్ తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. దేశభక్తి, త్యాగధనుల స్ఫూర్తి, చేశారు. సాంకేతికతకు భారతీయ విలువలు తోడైతే, ప్రపంచ విజేతలుగా ఎదగొచ్చని పిల్లల్లో చిన్నప్పటి నుంచే పెద్దలను, మహిళలను గౌరవించడం గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం నేర్పించాలని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన సంస్కరణలను ప్రస్తావించిన మంత్రి లోకేశ్ ఈ ఏడాది లక్షా పది వేల మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఇంటర్‌లోనూ పది వేల అడ్మిషన్లు పెరిగాయన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. నైతిక విలువలు కూడా తోడైతే ఏపీ మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దేశంలోనే ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్ : విద్యాశాఖలో రాజకీయాలకు చోటు లేకుండా 'నో పాలిటిక్స్ ఇన్ స్కూల్స్' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, షూస్‌లో రాజకీయ పార్టీ రంగులు లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సమాజంలో మార్పు క్లాస్‌రూమ్ నుంచే ప్రారంభమవుతుందని ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం విద్యార్థి కేంద్రంగా ఉండాలన్నారు.

# చిన్న శ్రీను రాకతో టీడీపీకి మరింత బలం చేకూరింది

**విజయనగరం, సెప్టెంబర్ 15 :** మజ్జి శ్రీనివాసరావు రాకతో టీడీపీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ . మంత్రిని ఈరోజు (మంగళవారం) మర్యాద పూర్వకంగా మజ్జి శ్రీనివాసరావు కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై చర్చించారు. చిన్న శ్రీనుకు మంత్రి కొండపల్లి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గంటేడ శ్రీదేవి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడారు. ఆయా నియోజకవర్గాల వారీగా, ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నేతలతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కోసం కేడర్ అంతా కలిసి పనిచేస్తా మని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తా



ం: చిన్న శ్రీనుకూటమి నాయకత్వ కార్యాచరణతో స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. నూటికి నూరుశాతం కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షులను కలిసి, వారి సూచనలను తీసుకున్నామని వెల్లడించారు. తనతో పాటు నడిచే వచ్చే వారితో కలిసి కూటమి పార్టీల నాయకత్వాన్ని బలపరుస్తామని మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఏపీ విద్యావ్యవస్థను నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం



**కాకినాడ, సెప్టెంబర్ 20 :** ప్రభుత్వ కృషికి నైతిక విలువలు తోడైతే దేశంలోనే నంబర్ వన్‌గా ఏపీ విద్యావ్యవస్థ మారుతుందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. క్లాస్ రూం నుంచే సమాజంలో మార్పు సాధ్యమని.. అందుకే విద్యాశాఖ ఎంచుకున్నానని పేర్కొన్నారు. కాకినాడలో మంత్రి నారా లోకేశ్  (ఆదివారం) పర్యటించారు. చాగంటి కోటేశ్వరరావు గోశాల ప్రాంగణంలో విద్యార్థులతో వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. ఈ ఏడాది 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని లోకేశ్ ప్రస్తావించారు. ఇంటర్‌లో కూడా 10 వేల మంది విద్యార్థుల అడ్మిషన్స్ పెరిగాయని తెలిపారు. చాగంటి ద్వారా విలువల విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నా మని చెప్పుకొచ్చారు. రాజకీయాలకు దూరంగా విద్యావ్యవస్థ ఉండాలని ఆకాంక్షించారు. యూనిఫాం, బుక్స్, బ్యాగ్స్, బెల్ట్స్, షూస్ ఎక్కడా నో పొలిటికల్ పార్టీ కలర్స్ ఉండకూ డదనే ఎక్కడా కూడా ముఖ్యమంత్రి, తన ఫొటోలు ముద్రించలేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో తాను రాజకీయాల్లోకి వచ్చానని లోకేశ్ ఉద్ఘాటించారు. 2019లో పోటీ చేసి ఓడిపోయానని.. తొలిసారి ఫెయిల్ అయినా.. నిరాశకు లోను కాలేదని చెప్పారు. చాలామంది మంగళగిరి టీడీపీ సీటు తనకు సరికాదని... టీడీపీకి కంచుకోట లాంటి సీట్లలో పోటీ చేయాలని సలహా ఇచ్చారని అన్నారు. తాను పడిపోయిన చోటే నిలబడతానని ఛాలెంజ్ చేసి చూపించానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ఏపీలో విమానాశ్రయాలకు అదనపు హంగులు - రూ.912 కోట్లతో అభివృద్ధి పనులు

**అమరావతి,** రాష్ట్రంలో విమానయాన రంగాన్ని మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయాల మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించింది. ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని పెంచడంతో పాటు దేశీయ విమాన సర్వీసులను విస్తరించి విమాన ప్రయాణాన్ని ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకుగానూ విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, కడప విమానాశ్రయాల్లో మొత్తం రూ.912.94 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. రన్‌వే విస్తరణ, కొత్త టెర్మినల్ భవనాలతో పాటు అనుసంధాన రోడ్లు, ప్రయాణికులకు అవసరమైన ఇతర మౌలిక వసతులు వంటి పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. తిరుపతి, విజయవాడ విమానాశ్రయాల్లో చేపట్టిన పనులు ఇప్పటికే పూర్తి కావొచ్చాయి. రాజమహేంద్రవరం, కడప విమానాశ్రయాల్లో ప్రతిపాదించిన పనులు వివిధ దశల్లో ఉన్నాయి. విజయవాడలో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్: విజయవాడ విమానాశ్రయంలో రూ.473.03 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం, టెక్నికల్ బ్లాక్ పనులు దాదాపు పూర్తయ్యాయి. తుది దశ పనులు ముగిశాక ప్రయాణికులకు విశాలమైన టెర్మినల్, ఆధునిక చెక్-ఇన్, భద్రతా ఏర్పాట్లు, వేచి ఉండే హాళ్లు అందుబాటులోకి రానున్నాయి. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ విస్తరణ చేపట్టారు. కడపలో 70



శాతం పనులు పూర్తి: కడప విమానాశ్రయంలో కొత్త డొమెస్టిక్ టెర్మినల్ భవనం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఎయిర్?పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏాఏా×) రూ.210.61 కోట్లతో పనులు ప్రతిపాదించింది. ఇప్పటికే సుమారు 70 శాతం నిర్మాణం పూర్తైంది. అభివృద్ధి పనులు పూర్తయితే దాదాపు 16 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో కొత్త సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. దీంతో భవిష్యత్తులో మరిన్ని దేశీయ విమాన సర్వీసులను నిర్వహించే అవకాశం ఉంటుంది. రాజమహేంద్రవరంలో చివరి దశకు పనులు: రాజమహేంద్రవరం విమానాశ్రయంలో రూ.173.28 కోట్లతో కొత్త డొమెస్టిక్ టెర్మినల్, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి పనులను ఏఏఐ ప్రతిపాదించింది. వాటిలో 91 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు పూర్తయ్యాక సుమారు 21 వేల చదరపు మీటర్ల అదనపు స్థలం ప్రయాణికుల వినియోగానికి అందుబాటులోకి రానుంది. కొత్త టెర్మినల్ ద్వారా ప్రయాణికుల రద్దీని మరింత సమర్థంగా నిర్వహించే వీలుంటుంది. తిరుపతిలో ఏటీసీ భవనం సిద్ధం: తిరుపతి విమానాశ్రయంలో రూ.55.92 కోట్లతో నిర్మించిన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏాజ), టెక్నికల్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. త్వరలో వీటిని ప్రారంభించనున్నారు. ప్రస్తుతం తిరుపతి నుంచి బెంగళూరు, ముంబయి, దిల్లీ, హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, బెళగావి, గోవా (శివమొగ్గ మీదుగా), కొల్హాపూర్ తదితర నగరాలకు డొమెస్టిక్ సర్వీసులు నడుస్తున్నాయి. అనుసంధానానికి మరింత ఊతం: నాలుగు విమానాశ్రయాల్లో అభివృద్ధి పనులు పూర్తయితే రాష్ట్రంలో విమాన ప్రయాణ సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. కొత్త టెర్మినల్ భవనాలు, ఆధునిక సాంకేతిక సదుపాయాలు, విస్తరించిన మౌలిక వసతులతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం కానుంది.

# స్వాతంత్ర్య సంగ్రామం గత చరిత్ర కాదు.. మన వారసత్వ సంపద

**అమరావతి,** దేశ స్వాతంత్ర్య సంగ్రామం అనేది కేవలం గడిచిపోయిన చరిత్ర కాదని, అది తరతరాలకు అందించాల్సిన మనందరి వారసత్వ సంపద అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రాష్ట్ర ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వేచ్ఛ విలువను ప్రతి ఒక్కరూ గుర్తించి, దాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ తిమ్మాపురంలోని ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన 'భారతీయం' కార్యక్రమంలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చాగంటి మాట్లాడుతూ.. "ఒక తండ్రి తన జీవితాంతం కష్టపడి ఆస్తులు సంపాదించి పిల్లలకు ఇస్తాడు. ఆ సంపద వెనుక తన శ్రమ, త్యాగం ఉన్నాయని పిల్లలు గ్రహించాలని కోరుకుంటాడు. లేదంటే ఆ సంపదను నిలబెట్టు కోలేరని భయపడతాడు. మన స్వాతంత్ర్యం కూడా అలాంటిదే. ఎందరో మహనీయులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మనకు ఈ స్వేచ్ఛను అందించారు. కేవలం ఆ స్వేచ్ఛను అనుభవించడమే



కాదు, దాని వెనుక ఉన్న త్యాగాల విలువను అర్థం చేసుకుని, దాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. 'భారతీయం' స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో పుట్టిన పదం"భారతీయం అనే మాట ఇప్పుడు పుట్టింది కాదు. స్వాతంత్ర్య పోరాట సమయంలో, సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం జరిగినప్పుడు పుట్టింది. 'భారతదేశం గురించి నిర్ణయాలు భారతీయులే తీసుకోవాలి', 'సైమన్ గో బ్యాక్' అనే నినాదాలతో ప్రజలు ఉద్యమించారు. భారతీయం లేని సైమన్ మాకు వద్దంటూ నినదించారు. అప్పుడే ఈ పదం ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇలాంటి విషయాలను మనం నిరంతరం చర్చించుకుంటూ ఉండాలి. అప్పుడే పిల్లలకు మన చరిత్రపై అవగాహన, దేశంపై భక్తి కలుగుతాయి. లేదంటే నైతిక విలువలు నశించిపోతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. త్యాగాల స్ఫూర్తితో దేశభక్తిని నింపుకోవాలిస్వాతంత్ర్య సమరయోధులు అనుభవించిన కష్టాలను వివరిస్తూ, "అండమాన్‌లోని కాలాపాని జైలు గురించి చదివితే వారి త్యాగాలు మనసును కదిలిస్తాయి. ఇరుకైన గదుల్లో వారు అనుభవించిన నరకం ఊహకు అందనిది. టంగుటూరి ప్రకాశం పంతులు గారు బ్రిటిష్ పోలీసుల తుపాకీకి గుండెను అడ్డుపెట్టి 'ఆంధ్రకేసరి' అయ్యారు. పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి. ఘంటసాల వెంకటేశ్వరరావు గారు కేవలం గొప్ప గాయకుడే కాదు, స్వాతంత్ర్య ఉద్యమంలోనూ పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాల్లో డీజే సౌండ్స్‌కు నో పర్మిషన్: రఘురామ

**పశ్చిమగోదావరి జిల్లా, సెప్టెంబర్ 20 :** వినాయకుని నిమజ్జనాల్లో డీజే పర్మిషన్ ఇవ్వాలంటూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం పార్టీ ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజును కొంతమంది యువకులు (ఆదివారం) కలిశారు. అయితే, ఉండి నియోజకవర్గంలో వినాయక నిమజ్జనాల్లో డీజే సౌండ్స్‌కు నో పర్మిషన్ ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే, ఆంధ్రజ్యోతి పేపర్‌ను ఆ యువకులకు ఇచ్చి 'డీజే సౌండ్స్‌కు ఆగిన గుండె' కథనాన్ని రఘురామ చదివించారు. ఈ క్రమంలో డీజే సౌండ్స్ లేకుండా వినాయక చవితి నిమజ్జనం చేసుకుంటామని యువకులు తెలిపారు. డీజే సౌండ్స్‌కు ఎంతోమంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని రఘురామ ఆవేదన వ్యక్తం చేశారు. సౌండ్ పొల్యూషన్ లేకుండా వినాయక నిమజ్జనాలు చేసుకోవాలని రఘురామకృష్ణంరాజు సూచించారు.



# విజయవాడలో పేలుడు పదార్థాల కలకలం.. ఆర్‌టీసీ బస్సులో వెలుగు చూసిన వైనం

**విజయవాడ:** విజయవాడ ( కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఓ బస్సులో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. నరసారావుపేట నుంచి వచ్చిన ఆర్‌టీసీ బస్సులో ఓ ప్రయాణికుడి అప్రమత్తతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ విషయం నగరంలో కలకలం రేపడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆసిఫ్ అలీ అనే వ్యక్తి నరసారావుపేట నుంచి విజయవాడకు బస్సులో వచ్చాడు. బస్సు దిగిన తరువాత తన బ్యాగుకు బదులు వేరే బ్యాగును తీసుకున్నాడు. తర్వాత ఆ బ్యాగును తెరిచిచూడగా అందులో పేలుడు పదార్థాలు కనిపించాయి. షాక్‌కు గురైన అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. రంగంలోకి దిగిన కృష్ణలంక పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బ్యాగులో 50 డిటోనేటర్లు, 46 జిలెటిన్ స్టిక్స్‌లు ఉన్నట్లు గుర్తించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్లను రప్పించి బస్సుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను తనఖీ చేశారు. కృష్ణలంక ఎస్సై గిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. నగరంలో భద్రతను పెంచారు.




# ప్రభుత్వం కీలక నిర్ణయం ఏపీలో స్పోర్ట్స్ కోటాలో నకిలీలకు చెక్

**విజయవాడ:** ఏపీ ప్రభుత్వం స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాల భర్తీ, విద్యా సంస్థల్లో ప్రవేశాలకు సంబంధించి ఒక కీలకమైన, సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై కేవలం క్రీడా సర్టిఫికెట్లు ఉంటే సరిపోదని, వాటితో పాటు అభ్యర్థులు తప్పనిసరిగా నైపుణ్య పరీక్ష (స్కిల్ టెస్ట్)లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. నిజమైన ప్రతిభ ఉన్న క్రీడాకారులకు న్యాయం చేసేందుకు, నకిలీ సర్టిఫికెట్ల ద్వారా అనర్హులు లబ్ధి పొందకుండా అడ్డుకట్ట వేసేందుకే ఈ కొత్త విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. నూతన నిబంధనల ప్రకారం.. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం లేదా అడ్మిషన్ ఆశించే అభ్యర్థులు రాత పరీక్షలో అర్హత సాధించడంతో పాటు, ఈ స్కిల్ టెస్ట్‌లో కూడా తప్పనిసరిగా పాస్ కావాలి. అభ్యర్థులు ఏ క్రీడకు సంబంధించిన సర్టిఫికెట్లు సమర్పించారో, అదే క్రీడలో వారి నైపుణ్యాన్ని క్షేత్రస్థాయిలో పరీక్షిస్తారు. ఈ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు




స్పోర్ట్స్ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్, ఫిజికల్ డైరెక్టర్లు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) అధికారులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీ అభ్యర్థి క్రీడా నైపుణ్యాన్ని, స్థాయిని అంచనా వేసి అర్హతను నిర్ధారిస్తుంది. ఈ మేరకు అవసరమైన కార్యాచరణను శాప్ సిద్ధం చేస్తోంది. రాష్ట్రంలోని అన్ని రకాల విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు ఈ కొత్త విధానం వర్తిస్తుంది. ఈ నిర్ణయంతో కేవలం సర్టిఫికెట్లను అడ్డం పెట్టుకుని ఉద్యోగాలు, సీట్లు పొందే అవకాశం ఉండదని, క్షేత్రస్థాయిలో ప్రతిభ ఉన్న వారికే మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించిన పూర్తిస్థాయి విధివిధానాలతో త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఇతర శాఖల్లోనూ నిబంధనల సవరణఇదే క్రమంలో ప్రభుత్వం పలు ఇతర శాఖల్లోని సర్వీసు నిబంధనలను కూడా సవరించింది. సాంఘిక సంక్షేమ శాఖలో 1996 నాటి సర్వీసు రూల్స్‌ను రాష్ట్రపతి ఉత్తర్వులు-2025కు అనుగుణంగా మార్పులు చేసింది. దీని ప్రకారం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ఏఎస్‌డబ్ల్యూవో) పోస్టును గెజిటెడ్ కేటగిరీగా చేర్చారు. అలాగే, వార్డెన్/మేట్రన్ గ్రేడ్-1, గ్రేడ్-2 పోస్టుల పేర్లను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-1, గ్రేడ్-2గా మార్చారు. వీటితో పాటు రవాణా శాఖ సబార్డినేట్ సర్వీసు నిబంధనలు-2009కి కూడా సవరణలు చేశారు. పదోన్నతి పొందాలంటే కింది స్థాయి క్యాడర్‌లో కనీసం రెండేళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలనే నిబంధనను కొత్తగా చేర్చారు.

PRGI NO: APTEL/26/A1204

# మోదీని అనుకరించిన రాహుల్ గాంధీ.. ఇది దిగజారుడు రాజకీయమన్న బీజేపీ

**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు, హావభావాలు ఇప్పుడు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. ఇండోర్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమంలో స్టాండప్ కమెడియన్ పుల్కిత్ మణితో కలిసి రాహుల్ గాంధీ వేదికపై ప్రధాని మోదీని అనుకరించారు. దీనిపై బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఇది దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడుతున్నారు. ఈ ఘటనపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ తీవ్రంగా స్పందించారు. "వృద్ధురాలైన తల్లిని అవమానించేలా ఉన్న వ్యాఖ్యలను చూసి రాహుల్ గాంధీ వేదికపై గట్టిగా నవ్వారు. సభ్య సమాజంలో ఎవరూ హర్షించని ఇలాంటి చేష్టలను ఆయన ప్రోత్సహించారు. ఇలాంటి సంస్కృతి వల్లే కాంగ్రెస్ పార్టీ యువతకు దూరం అవుతోంది" అని కేశవన్ విమర్శించారు. ఢిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్



(డీయూఎస్‌యూ) ఎన్నికల్లో కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఓటమికి రాహుల్ ద్వేషపూరిత రాజకీయాలే కారణమని ఆయన ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అనుబంధ విద్యార్థి సంస్థ ఏబీవీపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే."ప్రధాని మోదీ ఒక వృద్ధురాలికి కుర్చీ వేసి గౌరవిస్తే, రాహుల్ గాంధీ మాత్రం పెద్దలను అవమానిస్తుంటే ఆనందపడ్డారు. ఇలాంటి సర్కస్ షోలను ప్రోత్సహించే రాహుల్‌ను సీరియస్ రాజకీయ నాయకుడిగా పరిగణించలేం" అని కేశవన్ వ్యాఖ్యానించారు.రాహుల్ తీరుపై పుష్కర్ సింగ్ ధామి ఫైర్ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. రాహుల్ వాడే భాష రోజురోజుకు దిగజారిపోతోందని అన్నారు. ఆయన వ్యాఖ్యలు భారత రాజకీయాల గౌరవానికి ఒక మచ్చ లాంటివని, దేశ ప్రజలు నేతల మాటలను, విలువలను గమనిస్తున్నారని, అందుకే కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని తెలిపారు.అసలేం జరిగిందంటే..!ఇండోర్ కార్యక్రమంలో పుల్కిత్ మణితో కలిసి రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీ విదేశీ పర్యటనలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ క్రమంలో ప్రధాని గొంతును అనుకరిస్తూ.. "మీరు స్నేహితుడి ఇంటికి వెళ్లడం లేదు. ప్రధాని హోదాలో స్నేహాలు చేయడం కాదు, దేశాన్ని కాపాడటమే వారి పని" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు వివాదానికి కేంద్ర బిందువుగా మారాయి.

## ఐఐటీ బాంబేలో విద్యార్థి ఆత్మహత్య.. కులవివక్షే కారణమంటూ యువకుడి తండ్రి ఆరోపణ..



**ముంబై:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే లో బీటెక్ విద్యార్థి సాహిల్ వాకోడే (22) ఆత్మహత్య ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ కేసులో తాజాగా మరో కోణం వెలుగుచూసింది. కులవివక్ష కారణంగానే తమ కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని సాహిల్ తండ్రి ఆరోపిస్తున్నారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఆయన కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రొఫెసర్ సూర్యనారాయణ్ దుల్లా తన కుమారుడిపై కులానికి సంబంధించిన అవమానకర వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. అతడిని తప్పుడు కేసులో ఇరికిస్తానని బెదిరించారని ఆరోపించారు.సాహిల్ తండ్రి ఫిర్యాదు మేరకు దుల్లాపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఐఐటీ బాంబేకు చెందిన మరికొందరు అధికారులపైనా ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. మరోవైపు, సాహిల్ తల్లి కూడా తన కుమారుడు వేధింపులకు గురయ్యాడని ఆరోపిస్తూ న్యాయం చేయాలని కోరారు. 'నా కుమారుడిని వేధించారు. నేను ఫిర్యాదు చేస్తాను. నా బిడ్డకు న్యాయం కావాలి' అని ఆమె పేర్కొన్నారు. కాగా, విద్యార్థి మరణానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు కోసం ఉన్నతాధికారులు కేసును ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. పరీక్ష ఘటన, అనంతరం జరిగిన పరిణామాలు, విద్యార్థి కుటుంబం చేసిన ఆరోపణలు సహా అన్ని అంశాలను పరిశీలించనున్నట్లు పోలీసులు తెలిపారు.శుక్రవారం జరిగిన పరీక్షలో ప్రశ్నపత్రాన్ని చాట్‌జీపీటీలో అప్‌లోడ్ చేసి సమాధానాలు పొందేందుకు ప్రయత్నించాడని సాహిల్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే ప్రొఫెసర్ అతడిని మందలించారని ఐఐటీ బాంబే తెలిపింది. అనంతరం సాహిల్ తన హాస్టల్ గదికి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపింది. మరోవైపు, సాహిల్ మృతిపై విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి. క్యాంపస్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ఐఐటీ బాంబే సమాధానం చెప్పాలని ఆందోళన చేపట్టాయి.

## అత్యాచార బాధితురాలిని గర్భాన్ని కొనసాగించమని బలవంతం చేయకూడదు: హైకోర్టు




**దిల్లీ :**అత్యాచార బాధితురాలు గర్భం దాల్చడంపై దిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రేప్ కారణంగా గర్భం దాల్చిన బాధితురాలిని ఆ గర్భాన్ని కొనసాగించమని బలవంతం చేయడమనేది ఆమె గౌరవంగా జీవించే హక్కును తీవ్రంగా దెబ్బతీయడమే అవుతుందని అభిప్రాయపడింది. బాధితురాలి ఇష్టానికి వ్యతిరేకంగా మాతృత్వ బాధ్యతను ఆమెపై మోపడం సరికాదని పేర్కొంది. 30 వారాలు దాటిన తన గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి కోరుతూ 15 ఏళ్ల అత్యాచార బాధితురాలి దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, బాధితురాలు తన గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది."ఇదొక దురదృష్టకరమైన, బాధాకరమైన కేసు. బాధితురాలి గర్భం దాల్చిన కాలం చట్టపరమైన పరిమితిని దాటిందన్న వాస్తవాన్ని మాత్రమే విడిగా చూడలేం. అత్యాచారం కారణంగా గర్భం దాల్చిన బాధితురాలిని ఆ గర్భాన్ని కొనసాగించమని బలవంతం చేయడం, ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా మాతృత్వ బాధ్యతను మోపడమనేది గౌరవంగా జీవించే ఆమె హక్కుకు తీవ్రమైన భంగం కలిగించడమే అవుతుంది. ఒక మహిళకు తన శరీరంపై ఉన్న హక్కుల్లో తాను తల్లి కావాలనుకుంటుందా? లేదా? అని నిర్ణయించుకునే హక్కు కూడా తప్పనిసరిగా ఉంటుంది. అత్యాచారం కారణంగా గర్భం దాల్చిన బాధితురాలిని ప్రసవించమని బలవంతం చేయడం ఆమెను మరింత దీర్ఘకాలిక శారీరక, మానసిక క్షోభకు గురిచేయవచ్చు" అని దిల్లీ హైకోర్టు పేర్కొంది.

## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ, ఆర్ఎస్ఎస్- విద్యార్థులకు అండగా రాహుల్

**న్యూ ఢిల్లీ :**బీజేపీ- ఆర్ఎస్ఎస్ దేశంలోని విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, అవినీతిమయం చేశాయని కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఆరోపించింది. అయి తే, వ్యవస్థలోని లోపాలపై జవాబుదారీతనం కోసం పరితపిస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ఘ్ గాంధీ అండగా నిలుస్తున్నారని స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్‌లో బీజేపీకి కంచు కోట అయిన ఇందౌర్‌లో శనివారం రాహుల్ గాంధీ నిర్వహించిన ఐదో విడత 'ఛాత్రోన్ కీ గూంజ్' సదస్సుపై కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్ ఛార్జ్ జైరాం రమేశ్? ఎక్స్? వేదికగా స్పం దించారు. విద్యార్థులను అణచివేస్తున్న ప్రస్తుత వ్యవస్థ వెనుక ఉన్నది బీజేపీ ఆర్ఎస్ఎస్ వాళ్లే నని ఆరోపించారు."విద్య, ఆర్థిక వ్యవస్థ, రకీ యం ఇలా దేశంలోని ప్రతి రాజ్యాంగ సంస్థపై వారి నియంత్రణ ఉంది. వారు విద్యా వ్యవస్థను గుల్లగా మార్చి, అవినీతిమయం చేశారు. విద్యార్థులను అణచివేస్తున్న ఈ వ్యవస్థ రహస్యాన్ని రాహుల్ గాంధీ శనివారం జరిగిన కార్యక్రమంలో బయటపెట్టారు. విద్యార్థులు ప్రశ్నలు అడుగుతారని, జవాబుదారీతనం కోరతారని ఆ వ్యవస్థ భయపడుతోంది. కానీ, ఇప్పుడు రాహుల్ గాంధీ వారికి అండగా నిలబడడంతో విద్యార్థుల్లో భయం తొలగిపోయింది. ప్రస్తుతం వారి గొంతు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోంది."- జైరాం రమేశ్, కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్దేశం నుంచి ద్వేషాన్ని తరిమికొ



ట్టగలిగేది అంధ భక్తులు కాదని, ఆ పని కేవలం విద్యార్థులవల్లే అవుతుందని రాహుల్? గాంధీ స్పష్టం చేశారు. ఛాత్రోం కీ గూంజ్? ఐదో కార్యక్రమంలో భాగంగా మధ్యప్రదేశ్?లోని ఇందౌర్?లో శనివారం విద్యార్థులతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీలకు మద్దతుగా నిలుస్తున్న వారిని అంధ భక్తులుగా ఆయన అభివర్ణించారు. యావద్దేశం వ్యవస్థ గుప్పిట్లో ఉందని, విద్యార్థులు ప్రశ్నించడాన్ని అది కోరుకోవట్లేదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఏ దేశానికైనా యువతే భవితవ్యమని, వారు లేకుండా దేశాలేవీ బలపడలేవని స్పష్టం చేశారు. దేశంలో 10 లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, లక్ష పాఠశాలలు మూతపడ్డాయని దుయ్యబట్టారు. యూపీఏ సర్కారు ఉన్నప్పుడు విద్య కోసం 4.6% బడ్జెట్‌ను కేటాయిస్తే, ప్రస్తుత ప్రభుత్వం 2.6 శాతం కేటాయించిందని ధ్వజమెత్తారు. అలాగే, సోషల్ మీడియా సహా అన్నింటినీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ నియంత్రిస్తున్నారని, నిఘా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంపీపీఎస్సీలో అక్రమాలను ప్రశ్నిస్తే తమపై కేసు నమోదు చేసి జైలుకు పంపారని దేవాస్‌కు చెందిన ఓ విద్యార్థి తెలిపారు. మధ్యప్రదేశ్‌లో నియామక పరీక్షలకు సంబంధించిన 13 శాతం కోటాను నిలిపివేసిన అంశాన్ని పలువురు విద్యార్థులు రాహుల్?తో పంచుకున్నారు. దేశ రాజకీయ, సంస్థాగత, ఆర్థిక అంశాలపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీ, ముకేశ్ అంబానీలు నియంత్రణను కలిగి ఉన్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. కాంగ్రెస్ క్షమించరాని నీచ స్థాయికి దిగజారిందని బీజేపీ అధికార ప్రతినిధి యాసర్ జిలానీ ఆదివారం ఆరోపించారు. గతంలో నిర్వహించిన ఒక ర్యాలీలో మోదీ తల్లి పట్ల, మాతృత్వం పట్ల గౌరవాన్ని అపహాస్యం చేశారని మండిపడ్డారు. అలాగే ఇందౌర్ జరిగిన వ్యాఖ్యలు అనుచితమైనవని, దాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని వ్యాఖ్యానించారు. అయితే, ఈ ఆరోపణలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ఛాత్రోం కీ గూంజ్ కార్యక్రమంలో మోదీ తల్లి గురించి ఎవరూ తప్పుగా మాట్లాడలేదని కాంగ్రెస్? నాయకుడు రాకేశ్? సిన్హా తెలిపారు. ఆమె అందరికి తల్లి వంటివారని పేర్కొన్నారు.

# వీథిలో నడిచే ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? అలా చేస్తే మరణ శాసనం రాసుకున్నట్లే

**ఉత్తర్‌ప్రదేశ్:**ఉత్తర్‌ప్రదేశ్‌లో మహిళల భద్రతపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలోని వీధుల్లో నడిచే మహిళను వేధించే సాహసం ఎవరూ చేయరని, అలా చేయడానికి ప్రయత్నించే వ్యక్తి తన మరణ శాసనంపై తానే సంతకం చేసుకున్నట్లు అవుతుందని హెచ్చరించారు. ఆదివారం లఖ్?నవూలో జరిగిన ఉత్తరప్రదేశ్ పోలీస్ శాఖలో కొత్తగా చేరిన సిబ్బందికి నియామక పత్రాల అందజేత అధికారిక కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కఠిన విధానంతో నేరస్థుల్లో భయాన్ని కలిగించిందని చెప్పారు. యూపీ పోలీసు వ్యవస్థ దేశవ్యాప్తంగా అధ్యయనం చేయదగిన ఒక పరిపాలనా నమూనాగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు."ఈ రోజుల్లో, వీధిలో నడిచే ఒక ఆడపిల్లను వేధించే సాహసం ఎవరైనా చేస్తారా? ఎవరైనా అలా చేస్తే దాని పర్యవసానాలు ఏమిటో వారికి తెలుసు. ఒకవేళ ఆ పర్యవసానాలు ఏమిటో వారికి తెలియకపోతే, వారు తమ మరణ శాసనంపై తామే సంతకం చేసుకుంటున్నారని అర్థం చేసుకోవచ్చు. దీని గురించి వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే యూపీ పట్ల ప్రజల దృక్పథంలో వచ్చిన మార్పునకు, ఈ కొత్త ఇమేజ్‌ను రూపొందించడానికి యూపీ పోలీసులే స్వయంగా కృషి చేశారు."---యోగి



ఆదిత్యనాథ్?, యూపీ ముఖ్యమంత్రితన హయాంలో మతపరమైన అశాంతి పూర్తిగా తొలగిపోయిందని సీఎం యోగి వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్‌లో అల్లర్లు అనేవి గతంలో మాటగా మారిపోయాయని అన్నారు. "యూపీలో అల్లర్లు జరగడం లేదా? అశాంతి లేదా? అని కొందరు అడుగుతుంటారు. లేదు, ఇప్పుడు అల్లర్లు జరగడం లేదు. అల్లర్లు ఎలా ఉండేవో ప్రజలు మర్చిపోకూడదనే ఉద్దేశంతో అప్పుడప్పుడు కేవలం 'మాక్ డ్రిల్స్' మాత్రమే నిర్వహిస్తుంటాం! అని వారికి చెబుతాను." ముఖ్యమంత్రి అన్నారు."యూపీలో రోజూ అల్లర్లు చెలరేగేవి. కర్ఫ్యూలు నెలల తరబడి కొనసాగేవి. అలీగఢ్‌లో, మేరఠ్?లో అల్లర్లు జరిగాయి. ముజఫర్‌నగర్‌లో ఆరు నెలల పాటు అల్లర్లు నిర్విరామంగా కొనసాగాయి. సామాన్య పౌరులు, వ్యాపారుల సంగతి పక్కన పెట్టండి. ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, చివరకు న్యాయవ్యవస్థకు కూడా మాఫియా ఒక సవాలుగా ఉండేది! ఒకవేళ మాఫియా కాన్వాయ్ వెళుతుంటే ముందు వారిని వెళ్లనిచ్చేందుకు న్యాయాధికారుల వాహనాలను ఆపేసేవారు. ఈ రోజు, ఏ గ్యాంగ్‌స్టర్ అయినా బహిరంగ జీపులో ఆయుధాలు ప్రదర్శిస్తూ బీభత్సం సృష్టించగలడా? ఈ రోజు, పండుగలకు ముందు అశాంతిని రెచ్చగొట్టడానికి ఎవరైనా ధైర్యం చేస్తారా? ఈ రోజు ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రంలో ఎవరైనా వరుస అల్లర్లను ప్రేరేపించగలరా? ఈ మొత్తం పరివర్తనకు యూపీ పోలీసులు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా పరిపాలనా నమూనాల గురించి చర్చ నడిచినప్పుడల్లా, యూపీ పోలీస్? మోడల్? గురించి కూడా మాట్లాడుకోవడం మీరు గమనించే ఉంటారు."

## మహిళా బైకర్ సియా హిట్ అండ్ రన్ కేసు.. నిందితుడిపై హత్యాయత్నం సెక్షన్ జోడించిన పోలీసులు



**గురుగ్రామ్:** మహిళా బైకర్ సియాను కారుతో ఢీకొట్టి పరారైన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గురుగ్రామ్ పోలీసులు ఈ కేసు ఎఫ్ఐఆర్‌లో హత్యాయత్నం సెక్షన్‌ను చేర్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం.. పోలీసుల తీరుపై బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు ప్రశ్నలు లేవనెత్తడంతో అదనపు సెక్షన్ జోడించారు. దీనిపై సీనియర్ పోలీసు అధికారి సందీప్ మాలిక్ స్పందిస్తూ.. బైకర్ సియాను కల్యాణ్ ఉద్దేశపూర్వకంగానే కారుతో ఢీకొట్టినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఈ మేరకు హత్యాయత్నం సెక్షన్‌ను చేర్చినట్లు వెల్లడించారు.కాగా, సియా, ఆమె స్నేహితులు స్పోర్ట్స్ బైక్‌లపై గురుగ్రామ్‌లోని గోల్ఫ్ కోర్స్ రోడ్డుపై వెళ్తున్నారు. సియాను కల్యాణ్ అనే వ్యక్తి కారుతో వెంబడించాడు. ఆమెను బైక్ ఆపాలని అతను డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఆమె మాత్రం తనను ఎందుకు ఫాలో అవుతున్నావని, కారును తనకు దూరంగా పోనివ్వాలని కోరినట్లు సమాచారం. అయితే, కొంత దూరం వెళ్లిన తర్వాత వెనుక నుంచి వేగంగా వచ్చిన కల్యాణ్ కారు.. సియా బైక్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆమె ద్విచక్రవాహనంతో సహా రోడ్డుపై పడిపోయింది. బైక్ కొంత దూరం మేర నిప్పులు చిమ్ముకుంటూ ఈడ్చుకెళ్లింది. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది.

## ఏఐ భయాందోళనలన్నీ అబద్ధం: డోనాల్డ్ ట్రంప్



**న్యూయార్క్:** కృత్రిమ మేధపై ఇటీవల భయాందోళనలు వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. ఏఐతో మానవాళి అంతం అవుతుందని కొందరు నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఏఐ భద్రత గురించి వస్తున్న భయాలు అన్నీ అబద్ధం అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ అంశంలో జాగ్రత్తలు తీసుకోవాలని వస్తున్న అభిప్రాయాలను ఆయన విమర్శించారు. ఏఐ పరిశ్రమలో జరుగుతున్న టెక్నాలజీ పరీక్షలను చెక్ చేసేందుకు థార్డ్ పార్టీ అవసరమని ఆంత్రోపిక్ సహ వ్యవస్థాపకుడు జాక్ క్లార్క్ వ్యాఖ్యలు చేయడంతో ట్రంప్ కూడా ఆ అంశంపై స్పందించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలకు చెందిన పలువురు నిపుణులు కూడా కొన్ని రోజులగా ఏఐపై భయాందోళనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ అనుమానాల వల్ల ఏఐ కంపెనీల షేర్లు పడిపోయాయి. సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ స్పందిస్తూ.. ఏఐపై గ్లోబల్ వార్నింగ్ స్కామ్ ఉత్తదే అని, ర్యాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్లు ఆ వదంతలు వ్యాపింప చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ నకిలీ వార్తల తాను విప్పుతున్నట్లు చెప్పారు. ఇది రష్యా నకిలీ బెదిరింపులు అని కూడా ఆయన అన్నారు.

# సౌదీకి సాయం చేస్తే ఉక్కు పిడికిలితో బదులిస్తాం: పాక్, టర్కీకి హౌతీల హెచ్చరిక

**న్యూ ఢిల్లీ :**యెమెన్‌కు చెందిన హౌతీ రెబల్స్.. పాకిస్థాన్, టర్కీ దేశాలకు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. సౌదీ అరేబియాకు మద్దతుగా సైనిక బలగాలను పంపినా లేదా ప్రత్యక్షంగా జోక్యం చేసుకున్నా 'ఉక్కు పిడికిలి'తో బదులిస్తామని స్పష్టం చేశారు. సౌదీ అరేబియా, పాకిస్థాన్, టర్కీ మధ్య ఇటీవల కుదిరిన త్రైపాక్షిక రక్షణ ఒప్పందం నేపథ్యంలో ఈ హెచ్చరికలు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను మరింత పెంచాయి.హౌతీ అన్సార్ అల్లా పొలిటికల్ బ్యూరో సభ్యుడు మహ్మద్ అల్-బుఖైతీ ఇటీవలి ఇంటర్వ్యూలలో ఈ హెచ్చరికలు చేశారు. "దేవుడి సాక్షిగా చెబుతున్నా.. ఒకవేళ పాకిస్థాన్, టర్కీ ఈ యుద్ధంలో జోక్యం చేసుకుంటే, మేము వారిపై ఉక్కు పిడికిలితో విరుచుకుపడతాం. సౌదీ అరేబియాకు బుద్ధి చెబుతున్నట్లే, ఆ రెండు దేశాలకు కూడా క్రమశిక్షణ నేర్పుతాం" అని



వ్యాఖ్యానించారు. తాము సౌదీ నేతృత్వంలోని సైనిక చర్యలు, ఆర్థిక దిగ్బంధనానికి వ్యతిరేకంగా ఆత్మరక్షణ పోరాటమే ప్రభుత్వాలు ఈ వివాదంలో తటస్థంగా ఉండాలని, తమ సరిహద్దులకు సంబంధం లేని యుద్ధంలో తలదూర్చవద్దని ఆయన సూచించారు.ఆగస్టు 7న సౌదీ అరేబియా, పాకిస్థాన్, టర్కీలు "మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్"పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం, మూడు దేశాల్లో ఏ ఒక్కరిపైన దాడి జరిగినా దానిని ముగ్గురిపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. ఈ ఒప్పందం కింద సౌదీ భూభాగాన్ని రక్షించడానికి సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ అధికారులు ఇప్పటికే ప్రకటించారు. టర్కీ కూడా సౌదీకి అవసరమైన సైనిక, సాంకేతిక సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చింది.సౌదీలోని ఇంధన వనరులు, ప్రధాన నగరాల సమీప ప్రాంతాలపై హౌతీలు డ్రోన్లు, క్షిపణులతో దాడులు తీవ్రతరం చేసిన తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే, ఈ కొత్త రక్షణ ఒప్పందం కింద విదేశీ బలగాలను యెమెన్‌లో మోహరించినట్లు ఇంకా అధికారికంగా ధ్రువీకరణ కాలేదు.

# దుర్యోధనుడి కోసం స్పెషల్? ఆలయం- ఇప్పటికీ రారాజు కోసం పన్ను వసూలు- ఎక్కడో తెలుసా?



మన దేశంలో దేవుళ్లకు ఆలయాలు నిర్మించడం తెలిసిందే! అయితే ఓ చోట పరమ దుర్మార్గుడైన దుర్యోధనునికి కూడా ఆలయం కట్టి పూజలు జరుపుతారని తెలుసా! కేరళంలో వెలసిన దుర్యోధనుని ఆలయం గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం.

### దుర్యోధనునికి ఆలయం?

భారతీయులకు పంచమవేదం మహాభారతం. మహాభారతంలో పంచ పాండవులు నాయకులైతే కౌరవులు ప్రతి నాయకులు. అందునా దుర్యోధనుడు అమిత దుర్మార్గుడు. పాండవులపై ద్వేషం పెంచుకుని వారిపై ఎన్నో దారుణాలకు పాల్పడ్డాడు. రారాజు కావాలనే కాంక్షతో పాండవులతో సంధికి అంగీకరించడానికి కయ్యానికి కాలు దువ్వాడు. అయితే ఘోరాలు చేసినప్పటికీ దుర్యోధనునికి ఆలయం కట్టి పూజలు జరపడం ఆశ్చర్యం కలిగించే విషయమే అయినా ఇది వాస్తవం. కేరళంలో దుర్యోధనునికి ఆలయం కట్టి పూజలు జరపడం మాత్రమే కాదు దుర్యోధనుని పేరిట పన్ను కూడా వసూలు చేస్తారంట! ఇంతకూ ఈ ఆలయం ఎందుకు కట్టారు? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

### ఎవరీ దుర్యోధనుడు?

ధృతరాష్ట్రుని పెద్ద కుమారుడు, కౌరవులతో పెద్దవాడు దుర్యోధనుడు. చిన్ననాటి నుంచి పాండవుల పట్ల ద్వేషం, అసూయ పెంచుకుని ఎన్నోసార్లు వారికి ఆపద తలపెట్టాడు. అయితే దుర్యోధనునిలో కొన్ని మంచి గుణాలు కూడా ఉన్నాయి. కులవ్యవస్థ పట్ల నిరసన, కర్ణునితో స్నేహ బంధానికి ప్రాధాన్యం ఇవ్వడం అతడిలోని సుగుణాలు. అయితే ఏ కారణం చేత కేరళీయులు దుర్యోధనునికి ఆలయం కట్టి పూజలు జరుపుతున్నారో చూద్దాం.

### దుర్యోధనుని ఆలయం ఎక్కడుంది?

కేరళంలోని పారువాళి పెరువిరుత్తి మల్నాడు ఆలయం దుర్యోధనుని కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన ఆలయం. ఈ ఆలయ స్థల పురాణం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దాహార్తితో నీటి కోసం వెతికిన దుర్యోధనుడు పాండవులు అరణ్యవాసంలో ఉన్నప్పుడు దుర్యోధనుడు వారిని వెతుకుతూ కేరళంలోని కొండల ప్రాంతానికి చేరుకున్నాడు. ఆకలి దప్పికలతో అలిసిన దుర్యోధనుడు ఆ ప్రాంతాన్ని పరిపాలించే పాలకుడు, పురోహితుడైన మలనాడ్ అప్పోప్పన్ నివాసంలో నీటి కోసం ప్రయత్నించగా, ఒక వృద్ధురాలు దుర్యోధనునికి కల్లు ఇచ్చి అతడి దాహాన్ని తీర్చింది. గ్రామస్థుల సంక్షేమం కోసం దుర్యోధనుని ప్రార్థనదుర్యోధనుని రాచరికం, అతడు ధరించిన విలువైన వస్త్రాలు, ఆభరణాలు చూసి ఆ వృద్ధురాలు అతడు గొప్ప రాజుగా గుర్తించింది. అంత గొప్ప రాజు తక్కువ కులానికి చెందిన తాను ఇచ్చిన కల్లు తాగడం గొప్ప విశేషంగా భావించింది. అతడి ఔదార్యానికి పరిపరివిధాలా కృతజ్ఞతలు తెలిపింది. అసలు కుల వ్యవస్థ మీద నమ్మకం లేని దుర్యోధనుడు ఆ వృద్ధురాలి భక్తికి చలించిపోయాడు. అక్కడ సమీపంలో ఉన్న ఓ కొండ శిఖరంపై కూర్చుని ఆ గ్రామస్థులకు మేలు జరగాలని శివుడ్ని ప్రార్థించాడంట! అంతేకాదు ఆ గ్రామస్థులకు విశాలమైన భూములను కూడా దానం చేశాడంట! అందుకు కృతజ్ఞతగా గ్రామస్థులు దుర్యోధనునికి ఆలయాన్ని కట్టి పూజలు జరపసాగారు.

### ఆలయ విశేషాలు

కేరళంలోని పారువాళి పెరువిరుత్తి మల్నాడు ఆలయం దుర్యోధనుడు తపస్సు చేసిన ప్రదేశంలోనే నిర్మించడం జరిగింది. ఇక్కడ ఆలయ ఆస్థి పన్నులు కూడా దుర్యోధనుని పేరిట చెల్లించడం విశేషం. ఇది దుర్యోధనుని పట్ల గ్రామస్థులకు ఉన్న గౌరవానికి నిదర్శనం.

### విగ్రహం లేని ఆలయం

దుర్యోధనుని కోసం నిర్మించిన ఈ ఆలయానికి ఎలాంటి గోపురం ఉండదు. అంతేకాదు ఇక్కడ దుర్యోధనుని విగ్రహం కూడా ఉండదు. ఒక మండపం మాత్రం ఉంటుంది. ఈ మండపంలో ఒక ఎత్తైన వేదిక మాత్రమే ఉంటుంది. ఈ వేదికను 'అలతార' అంటారు. ఈ మండపంలోనే నిలబడి భక్తులు దుర్యోధనుని గురించి ప్రార్థనలు చేస్తారు. ఇలాంటి విశిష్టమైన ఆలయాన్ని మనం కూడా ఒకసారి దర్శిద్దాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తిరుమల యాత్ర సంపూర్ణం కావాలా?- తిరుచానూరులోని ఆ ఆలయాన్ని తప్పక దర్శించాల్సిందే!- ఎందుకో తెలుసా?



హిమాలయాల్లో కొలువైన కాసర్ దేవి- నాసా శాస్త్రవేత్తలకు కూడా అంతుచిక్కని ఆ ఆలయ రహస్యం ఏమిటి?

హిమాలయ సానువుల్లో ప్రకృతి సౌందర్యం నడుమ ప్రశాంతమైన వాతావరణంలో వెలసిన ఆలయం కాసర దేవి ఆలయం. ఆధ్యాత్మికతకు, శాస్త్రీయ రహస్యాలు నిలయమైన ఈ ఆలయం అత్యంత శక్తిమంతమైన అయస్కాంత క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది.

కాసర దేవి ఆలయం ఎక్కడుంది?

ఉత్తరాఖండ్?లోని కుమావ్ ప్రాంతంలో అల్మోరా నుంచి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో సముద్రమట్టానికి 6,942 అడుగుల ఎత్తులో కాసర దేవి ఆలయం వెలసి ఉంది. ఈ ఆలయంలో ప్రధాన దేవత దుర్గాదేవి స్వరూపంగా భావించే కాసర దేవి.

ఆలయ చరిత్రఈ ఆలయ నిర్మాణం క్రీస్తుశకం 2వ శతాబ్దంకు చెందినదని, అంటే సుమారు 2వేల సంవత్సరాల కన్నా పురాతనమైనదని చారిత్రక ఆధారాలున్నాయి. దట్టమైన పైన్ వృక్షాలు, హిమాలయ పర్వతాల సోయగాల నడుమ ఈ ప్రాంతం అత్యంత ప్రశాంతమైన వాతావరణాన్ని కలిగి ఉంటుంది.

అయస్కాంత క్షేత్రం

కాసర దేవి ఆలయం ఆధ్యాత్మికతకు, శాస్త్రీయ రహస్యాలు నిలయమైనది. ఈ భూమిపై ఉన్న అత్యంత శక్తిమంతమైన అయస్కాంత క్షేత్రాల్లో ఒకటిగా కాసర దేవి ఆలయం విరాజిల్లుతోంది. ఈ ఆలయ పరిసరాల్లో అద్భుతమైన విశ్వశక్తి ఉందని విశ్వసిస్తారు. కేవలం విశ్వాసమే కాదు ఇది శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవం.

మహానుభావులు నడయాడిన పవిత్ర ప్రదేశం

కాసర దేవి ఆలయ పరిసరాల్లో నెలకొన్ని ఉన్న విశ్వశక్తి ఎందరో మహానుభావులను, ధ్యానపరులను, యోగులను, మేధావులను, కళాకారులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇక్కడి విశ్వశక్తికి ఆకర్షితులైన స్వామి వివేకానంద, విశ్వకవి రవీంద్రుడు వంటివారు ఇక్కడ ధ్యానం చేసుకుని గొప్ప ప్రశాంతతను అనుభూతి చెందారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనించే వారికి కాసర దేవి ఆలయం ఒక దివ్య ప్రదేశం అనడం ఏ మాత్రం అతిశయోక్తి కాదు.

మంత్రముగ్ధుల్ని చేసే ప్రకృతి సోయగం

హిమాలయాలకు సమీపంలో ఉన్న ఈ ఆలయం చుట్టూ మంచు శిఖరాలతో, అద్భుతమైన ప్రకృతి సౌందర్యంతో ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. అందమైన ఉత్తరాఖండ్?లో ఎన్నో మనోహరమైన సరస్సులు, ఆలయాలున్నాయి. వాటిల్లో ఒకటి ఈ కాసర దేవి ఆలయం. ఎంతో శక్తిమంతమైన ఈ ఆలయాన్ని సందర్శించడానికి సెలబ్రెటీల సహా దేశ విదేశాల నుంచి అనేకమంది వస్తారు. ఇక్కడ ధ్యానం చేసుకుని ప్రశాంతత పొందుతారు.

ఆలయ విశేషాలు

కాసర దేవి ఆలయంలో కాసర దేవి ప్రధాన దేవత. దేవభూమిగా ప్రసిద్ధి చెందిన ఈ ప్రదేశంలో అమ్మవారు సాక్షాత్తు స్వయంగా వెలిశారని భక్తుల విశ్వాసం. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం కార్తీక పూర్ణిమ సందర్భంగా కాసర్ జాతర నిర్వహిస్తారు. ఈ జాతరకు లక్షలాది మంది ప్రజలు వస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ జాతర ప్రసిద్ధి చెందింది.

మానసిక ఒత్తిడి మాయం

భౌగోళిక పరిశోధనల ప్రకారం ఈ ప్రాంతంలోని అయస్కాంత క్షేత్రం మానసిక ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతుందని భక్తుల విశ్వాసం. ప్రకృతి ఒడిలో ధ్యానం చేయడం వలన కలిగే అనుభూతి వర్ణనాతీతం! యోగ సాధన, ఆధ్యాత్మిక అన్వేషణలో ఉన్నవారికి ఈ ప్రదేశం సరికొత్త ఆధ్యాత్మిక ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది.వెనుతిరిగిన నాసా!ఈ ప్రాంతంలోని అయస్కాంత శక్తి ఆనవాళ్లు కనుగొనాలని నాసా శాస్త్రవేత్తలు రంగంలోకి దిగారు. కానీ ఎన్ని పరిశోధనలు చేసినా ఇక్కడ నెలకొన్న విశ్వశక్తి ఉనికిని గుర్తించ లేక వెనుదిరిగారు. కేవలం అమ్మవారి అనుగ్రహం వల్లనే ఇక్కడ అపరిమితమైన శక్తి ఉందని ఆధ్యాత్మిక వేత్తలు భక్తి పారవశ్యంతో చెబుతారు. ఈ ప్రదేశంలో కనీసం 5 నిమిషాలు ధ్యానం చేసినా సరే మన మనసు అనంతమైన ఆధ్యాత్మిక ప్రశాంతతతో నిండుతుంది. జీవితంలో ఒక్కసారైనా తప్పకుండా దర్శించాల్సిన పుణ్యక్షేత్రం కాసర దేవి ఆలయం. మనం కూడా కాసర దేవి ఆలయాన్ని సందర్శించి ధ్యానం చేద్దాం! ఆధ్యాత్మిక అనుభూతిని పొందుదాం.

# యాపిల్ చరిత్రలో సరికొత్త అధ్యాయం: అంచనాలను మించి మార్కెట్లోకి తొలి ఫోల్డబుల్ 'ఐఫోన్ డ్యుయో'

తలుపులు మూసినా దోమలు వస్తున్నాయా? – అసలు కారణం మీ ఇంట్లోనే ఉందట!

తలుపులు మూసినా, కిటికీలకు మెష్?లు పెట్టినా దోమలు ఎక్కడి నుంచి వస్తున్నాయో అర్థం కాదు. ఇక సాయంత్రం అయ్యిందంటే చాలు.. ఇంట్లో వాటి దండయాత్ర మొదలవుతుంది. నిజానికి దోమలను బయట ఎక్కడో వెతకాల్సిన అవసరం లేదని, ఇంటి ఆవరణలో పగిలిన కొబ్బరి చిప్పలు, కప్పుల్లో నిల్వ ఉండే నీరు, పూల కుండీ కింద ప్లేట్, పాత టైరు, మూతలేని నీటి ట్యాంకు, ఇవన్నీ దోమలకు ఆశ్రయాలే అంటున్నారు నిపుణులు.

ఎందెందు వెతికినా :పూల కుండీల కింద ప్లేట్లలో రెండు, మూడు రోజుల పాటు నీరు నిల్వ ఉంటే దోమలు గుడ్లు పెడతాయంటున్నారు నిపుణులు.

ఓవర్?హెడ్? ట్యాంకులు, సింటెక్?లలో మూత సరిగా లేకపోతే దోమలకు కేంద్రాలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాల్లో నిలిచిపోయే వర్షపు నీటిలో దోమలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఫ్రిజ్? వెనుక ట్రేలో నీరు నిల్వ ఉంటే, అందులో దోమలు గుడ్లు పెట్టేందుకు ఆస్కారం ఉందని తెలియజేస్తున్నారు.

కూలర్లలో నీరు తరచూ మార్చకపోతే దోమలు పెరిగే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు.

పక్షులు, పెంపుడు జంతువులకు పెట్టే నీటి పాత్రల్లో కూడా ఉంటాయని చెబుతున్నారు.

'ఏవండోయ్ శ్రీవారూ! వినండోయ్ శ్రీమతిగారూ!' – ఈ సింపుల్ టిప్స్?తో మరింత అనుబంధం!ప్రాణాలు తోడేస్తాయి :డెంగీ : అధిక జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, ప్లేట్?లెట్స్ తగ్గడంగున్యా : తీవ్రమైన కీళ్ల నొప్పులుమలేరియా : జ్వరం, వణుకు, బలహీనతఏం చేద్దాం :నీరు నిల్వ ఉండకుండా చూడాలి.ట్యాంకులకు మూతలు తప్పనిసరి.

పూల కుండీలలోని నీటిని తరచూ మార్చాలి.



పాత టైర్లు, ఖాళీ డబ్బాలు తొలగించాలి.

కిటికీలకు మెష్?లు ఏర్పాటు చేయాలి.

చిన్నారులు, వృద్ధులు దోమ తెరలు ఉపయోగించాలిసాయంత్రం పూర్తిగా శరీరాన్ని కప్పే దుస్తులు ధరించాలి.దోమల నియంత్రణకు మందులు పిచికారీ చేయడం ఒక్కటే పరిష్కారం కాదు. ప్రతి కుటుంబం తమ ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటించాలి. నీరు నిల్వ లేకుండా చూడడం అత్యంత ముఖ్యం. వారానికో రోజు ఇంటి చుట్టూ పరిశీలించి నీరు నిల్వ మందులు పిచికారీ చేయడం ఒక్కటే పరిష్కారం ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయాలి. ఇంటి పైకప్పు, వెనుక భాగం, బాల్కనీ, పూల కుండీల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దోమల ఉత్పత్తికి ప్రత్యేకించి వర్షాకాలం ఎంతో అనుకూలం. ఈ సమయంలోనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి. దోమల నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా సహకరించాలి.– డాక్టర్ నిర్మలా గ్లోరి, ప్రధాన వైద్యాధికారిణి, విజయవాడ నగరపాలక సంస్థఇది మీకు తెలుసా? :నిల్వనీటిలో దోమ గుడ్డు పెట్టిన తరువాత లార్వా, ప్యూపా దశలు దాటి రోజుల వ్యవధిలోనే దోమగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.పాత్ర అడుగున తడిగా ఉన్న మురికి, సన్నని నీటి పొరలోనూ దోమ గుడ్లు ఉండే అవకాశం ఉందని అంటున్నారు.

డెంగీ వ్యాధిని వ్యాపింపజేసే ఎడిస్? దోమ ఎక్కువగా ఇంటి పరిసరాల్లోని స్వచ్ఛమైన నిల్వ నీటిలోనే పెరుగుతుందని తెలియజేస్తున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కూర్మయంత్రంతో ప్రసిద్ధి చెందిన సూర్యక్షేత్రం తెలుగు నేలపై ఉన్న ఈ ఆలయ విశేషాలు మీకు తెలుసా?

తెలుగు రాష్ట్రాల్లో అరుదుగా కనిపించే సూర్య దేవాలయాలు. ఈ భానుని ఆలయంలో ఉత్తరాయణ పుణ్యకాలంలో స్వామి పాదాలను స్పృశించే సూర్య కిరణాలు. ఆలయ మధ్యభాగంలో వెలసి ఉన్న కూర్మయంత్రం మరో ప్రత్యేకత!ఆదివారం సూర్యవారం

ఆదివారం ఈ దేవుని కొలిస్తే పట్టిందల్లా బంగారమే! ప్రతిరోజు మనం ఏదో ఒక దేవుని పార్థిస్తూ ఉంటాము. సోమవారం శివుడు, మంగళవారం ఆంజనేయ స్వామి, బుధవారం వినాయకుడు, గురువారం రోజు సాయిబాబా, శుక్రవారం లక్ష్మీదేవిని, శనివారం వేంకటేశ్వర స్వామిని అంటూ ఇలా ప్రతిరోజు దేవుళ్లను ఆరాధిస్తూ ఉంటాము. మరి ఆదివారం ఏ దేవుడి పూజిస్తారో చాలా మందికి తెలియదు. అలాంటి వారు ఆదివారం రోజున సూర్య భగవానుని పూజిస్తే వారు పట్టిందల్లా బంగారమే అంటున్నారు ఈ సూర్య ఆలయ అర్చకులు. ఇంతకు ఈ అరుదైన సూర్య దేవాలయం ఎక్కడుంది? ఆ విశేషాలేంటో చూద్దాం.సూర్యనారాయణ స్వామి దేవాలయం ఎక్కడుంది?తెలుగు రాష్ట్రాల్లో సూర్య భగవానుని ప్రధాన దేవాలయాలు అరుదుగా కనిపిస్తాయి. అలాంటి అరుదైన సూర్య క్షేత్రాల్లో ఒకటిగా కర్నూలు జిల్లా నందికొట్కూరు లోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ వారి పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతోంది.చారిత్రక నేపథ్యం

ఈ అరుదైన సూర్య దేవాలయం 13 వ శతాబ్దం కాలంలో సిరిసింగరాయుడు అనే రాజు నిర్మించినట్లుగా ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతనమైన ఈ ఆలయాన్ని దర్శించి సూర్య భగవానుని పూజిస్తే అనారోగ్య సమస్యలు తొలగుతాయని విశ్వాసం. స్థానిక చరిత్ర, స్థలపురాణం ప్రకారం, సుమారు 13వ శతాబ్దంలో చోళవంశానికి చెందిన సిరిసింగరాయలు అనే రాజు ఈ ప్రాంతానికి వేటకు వచ్చిన సమయంలో చెట్టు నీడన విశ్రాంతి తీసుకుంటుండగా సూర్యభగవానుడు స్వప్నంలో దర్శనమిచ్చి, తనకు అక్కడ ఆలయం నిర్మించమని ఆదేశించాడని చెబుతారు. ఆ దైవాజ్ఞను అనుసరించి సూర్యనారాయణ స్వామికి అరణ్యంలో ఈ ఆలయం నిర్మించారని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.అలరించే అరుదైన దృశ్యం



ఈ క్షేత్రానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన ప్రాధాన్యం ఉంది. మకర సంక్రాంతి నుంచి వచ్చే ఉత్తరాయణ పుణ్యకాలంలో ఉదయ భానుని కిరణాలు స్వామి వారి పాదాలను తాకేలా ఆలయ నిర్మాణం ఉండటం ఈ క్షేత్రం యొక్క ప్రత్యేకత!కూర్మయంత్రం -- ఆలయ విశిష్టత

ఆలయ మధ్యభాగంలో కూర్మయంత్రం ఉండటం మరో ప్రత్యేకత. ఇక్కడ సూర్యారాధన చేయడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయని అర్చకులు, భక్తుల విశ్వాసం. కాలక్రమంలో ఆలయం శిథిలావస్థకు చేరుకున్న ప్పటికీ, భక్తుల కృషితో ఆలయ జీర్ణోద్ధరణ జరిగి, తిరిగి పునర్వైభవాన్ని సంతరించుకుంది.ఆలయ విశేషాలు - మూలవిరాట్టు దర్శనం

గర్భాలయంలో వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామివారు కుడిచేతిలో తెల్లని పద్మాన్ని ధరించి, ఎడమచేతితో అభయముద్రలో భక్తులకు దర్శనమిస్తారు.పూజోత్సవాలు

నందికొట్కూరు సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రతి రోజూ నాలుగు కాలాల్లో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో జరుగుతాయి. ప్రతి ఆదివారం రోజు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక ఈ ఆలయంలో రథసప్తమి ప్రధాన పండుగ.రథసప్తమి ఉత్సవం

ప్రతి సంవత్సరం మాఘశుద్ధ సప్తమిని రథసప్తమిగా జరుపుకుంటాం. ఈ రథసప్తమి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. అంతేకాదు ఈ సందర్భంగా ఆలయంలో సూర్య భగవాన్ హోమాలు, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు, అన్నదానం, రథోత్సవం వంటి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి పరిసర ప్రాంతాలు, జిల్లాల నుంచి అనేక మంది భక్తులు తరలి వచ్చి ఉత్సవాల్లో పాల్గొని సూర్యనారాయణ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్!

ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్! అని శాస్త్రం చెబుతోంది. ఆరోగ్యానికి సూర్యభగవానుడు అధిపతి అని మన సంప్రదాయం చెబుతుంది. సూర్య నమస్కారాలు మన భారతీయ యోగ సంప్రదాయంలో ప్రాధాన్యమైన సాధనగా ఉన్నాయి.ప్రత్యక్ష దైవంప్రతిరోజూ తూర్పున ఉదయించే సూర్యుడు మానవాళికి కనిపించే ప్రత్యక్ష దైవం. ఈ ప్రత్యక్ష దైవం చీకటి ఎంత ఉన్నా వెలుగు తప్పక వస్తుందని, కాలం ఎంత కఠినమైనా ముందుకు సాగాలనే ఒక గొప్ప సందేశాన్ని అందిస్తాడు.ఎలా చేరుకోవాలి?కర్నూలు నుంచి ఆత్మకూరు వెళ్లే మార్గంలో సుమారు 35 కి.మీ. దూరంలో నందికొట్కూరు ఉంటుంది. ఈ పట్టణంలోనే శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం వెలసి ఉంది. జీవితంలో ఒక్కసారైనా తప్పకుండా దర్శించాల్సిన ఆలయం నందికొట్కూరు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం. మనం కూడా నందికొట్కూరు శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించి ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం. ఓం శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# వరుసగా వెయ్యి కోట్ల కలెక్షన్స్..



సాధారణంగా భారీ బడ్జెట్‌లతో తీసిన సినిమాలు తరచుగా బాక్సాఫీస్ వద్ద విఫలమవుతాయి. దీనికి ఉదాహరణ ఇటీవల విడుదలైన 'టాక్సిక్' సినిమా తీవ్ర నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. సుమారు రూ. 500 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలమైంది. రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన ఈ మూవీ నిరాశపరిచింది. ఆకట్టుకునే కథాంశాలున్న తక్కువ బడ్జెట్ చిత్రాలు ప్రజాదరణ పొందుతున్నాయి. అయితే ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ సౌత్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తుంది. 5 చిత్రాలలో నటించి, రూ. 1000 కోట్లు వసూలు చేసిన నటి గురించి మీకు తెలుసా? ఆమె మరెవరో కాదు మమితా బైజు. ఆమె ప్రస్తుతం వరుస అవకాశాలు అందుకుంటున్నాయి. ఆమె నటించిన విడుదలైన చిత్రాలు అభిమానుల నుండి మంచి స్పందనను అందుకుంటున్నాయిమమితా బైజు 2017లో విడుదలైన 'సర్వోపరి బాలక్కరన్' చిత్రంతో సినీ పరిశ్రమలో నటిగా అరంగేట్రం చేశారు. ఆమె మలయాళంలో అనేక చిత్రాలలో నటించినప్పటికీ, 'ప్రేమలు' చిత్రమే ఆమెకు మలయాళం దాటి ఇతర భాషలలోనూ మంచి పేరు తెచ్చిపెట్టింది. 'రెబెల్' సినిమా మమితకు తమిళ చిత్రసీమలో ప్రవేశం కల్పించినప్పటికీ, 'డ్యూడ్' ఆమెకు అద్భుతమైన అరంగేట్రాన్ని అందించింది. ధనుష్ నటించిన 'కర' చిత్రంలో ఆమె అద్భుతంగా నటించింది. ఆ సినిమా తర్వాత, ఆమె విజయ్ నటించిన 'జననాయకన్' చిత్రంలో నటించింది. ఆ తర్వాత, మమిత బైజు 'విశ్వనాథ్ అండ్ సన్స్' , 'బెత్లెహెం కుటుంబ యూనిట్' చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలను అందుకుంది. బాక్సాఫీస్ వసూళ్ల పరంగా, మమిత నటించిన 'ప్రేమలు' రూ. 130 కోట్లు సంపాదించింది. 'డ్యూడ్' రూ. 100 కోట్లకు పైగా వసూలు చేసింది. విజయ్ నటించిన 'జననాయకన్' రూ. 300 కోట్లు వసూలు చేసినట్లు సమాచారం. సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' రూ. 260 కోట్లు వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. నివిన్ పౌలీ నటించిన 'బెత్లెహెం కుటుంబ యూనిట్' రూ. 300 కోట్లు వసూలు చేసి మలయాళంలో రికార్డు సృష్టించింది.దీంతో మమితా బైజు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా సంపాదించిన నటిగా గుర్తింపు పొందారు. ఆమె నటించిన చిత్రాలను అభిమానులు కనీస గ్యారెంటీగా ఆదరించారు. ఒక యువ నటిగా మమితా కేవలం మలయాళంలోనే కాకుండా తమిళంలో కూడా బిజీగా ఉండటం గమనార్హం.

# ఇంగ్లీష్ "రామాయణం"లో కీలక మార్పులు



భారతీయ సినీ చరిత్రలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న అద్భుత దృశ్యకావ్యం 'రామాయణం' నుంచి తాజా అప్ డేట్ వచ్చేసింది. ఈ ఎపిక్ మూవీకి సంబంధించిన ప్రమోషన్స్ ఇప్పటికే సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. సినిమా ట్రైలర్ సోషల్ మీడియాలో ఏకంగా 100 కోట్ల డిజిటల్ వ్యూస్ సాధించి ఆల్‌టైమ్ రికార్డులను బ్రేక్ చేసింది.అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'రామాయణం' సినిమాను భారతీయ ఇంకా అంతర్జాతీయ ప్రేక్షకుల కోసం ఒక భారీ దృశ్యకావ్యంగా తెరకెక్కిస్తున్నారు. అయితే, అన్ని మార్కెట్లలోనూ ఈ చిత్రం ఒకేలా ఉండదని తెలుస్తోంది. 'రామాయణం' ఇంగ్లీష్ వెర్షన్ నిడివి, హిందీ వెర్షన్‌తో పోలిస్తే దాదాపు 30 నిమిషాలు తక్కువగా ఉంటుంది. హిందీ వెర్షన్‌తో పోలిస్తే అంతర్జాతీయ వెర్షన్ నిడివి 30 నిమిషాలు తక్కువగా ఉండనుంది. అలాగే, గ్లోబల్ ఆడియెన్స్ కోసం 'రామాయణం'లో కీలక మార్పులు చేస్తున్నారు! గ్లోబల్ ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని పాటలను పూర్తిగా తొలగించారు.అంతర్జాతీయ వెర్షన్ నిడివిని మరింత కుదించి, విదేశీ థియేటర్ ప్రేక్షకులకు తగినట్లుగా సినిమాలోని కొన్ని భాగాలను ట్రిమ్ చేయనున్నారు. దాంతో భారతీయ భాషల వెర్షన్ల కంటే పూర్తిగా భిన్నంగా ఉండనుంది. ప్రపంచ థియేటర్ ప్రేక్షకులకు మరింత దగ్గరైన ఫార్మాట్‌లో సినిమాను వారి ముందుకు తీసుకెళ్లాలని మేకర్స్ భావిస్తున్నారు. సినిమాను అంతర్జాతీయ మార్కెట్ల కోసం ప్రత్యేకంగా లోకలైజ్ చేస్తున్నారు. కేవలం సాధారణ డబ్బింగ్‌పై ఆధారపడకుండా, నటీనటుల హావభావాలు చెక్కుచెదరకుండా టెక్నాలజీని ఉపయోగించి ఇంగ్లీష్, స్పానిష్, జపనీస్ భాషల్లోకి అనువదిస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు. హిందీ సినిమాను కేవలం ఇంగ్లీషులోకి డబ్బింగ్ చేసి వదలకుండా, ప్రపంచ ఆడియెన్స్ కు తగినట్లుగా గ్లోబల్ వెర్షన్‌ను తీర్చిదిద్దుతున్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణం' చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేస్తున్నారు. మొదటి భాగం 2026 నవంబర్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు

# వరంగల్ ఎయిర్ పోర్టుకు పేర్లు చెప్పిన సందీప్ రెడ్డి వంగా..



వరంగల్ లో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయడం అనేది ఆ ప్రాంత వాసుల దశాబ్దాల కల. అయితే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసే ఎయిర్ పోర్టుకు ఏ పేరు పెట్టాలనే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల నుంచి సోషల్ మీడియా వేదికగా పలు సూచనలు కోరారు. ఈ క్రమంలోనే తాజాగా తమ దశాబ్దల కల నెరవేరిన సందర్భంగా వరంగల్ ప్రాంతానికి చెందిన డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ సొంత పట్టణానికి ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ రావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు సందీప్ రెడ్డి రెండు పేర్లను సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కు రుద్రమ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ (=×ూా), కాకతీయ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ (ఖ×ూా) వంటి చారిత్రక పేర్లను సూచిస్తూ సందీప్ రెడ్డి వంగా వరుస ట్వీట్స్ చేశారు.ఆయన సూచనకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి 'దట్స్ ది స్పిరిట్..' అంటూ ఎక్స్(ట్విట్టర్) లో పోస్ట్ చేశారు. సీఎం స్పందన పట్ల సంతోషాన్ని తెలియజేస్తూ తను ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ప్రభాస్ హీరోగా రూపొందిస్తున్న "స్పిరిట్" సినిమాలో దట్స్ ది స్పిరిట్ అనే డైలాగ్ ను రాశానని, అదే మాట సీఎం రేవంత్ రెడ్డి గారి దగ్గర నుంచి రావడం ఆనందంగా ఉందని సందీప్ రెడ్డి వంగా పేర్కొన్నారు. సందీప్ రెడ్డి వంగా, సీఎం రేవంత్ రెడ్డి మధ్య సోషల్ మీడియా ద్వారా జరిగిన ఈ సంభాషణ నెటిజన్స్ దృష్టిని బాగా ఆకర్షిస్తోంది.

దీప్ రెడ్డి సినిమాల విషయానికి వస్తే.. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రూపొందిస్తున్న లేటెస్ట్ మూవీ స్పిరిట్. భారీ అంచనాల మధ్య తెరకెక్కిస్తున్న ఈ మూవీలో త్రిప్తి డిమ్రీ కథానాయికగా నటిస్తుంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది.

# నాని పాత్రకు జడలు పెట్టడానికి కారణం అదే



న్యాచురల్ స్టార్ నాని పాన్ ఇండియా పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, గ్లింప్స్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో భారీ అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.శ్రీకాంత్ గారు.. ఈ కథకు స్ఫూర్తి ఏమిటి?–ఈ కథకు నిజ జీవిత సంఘటన, కొన్ని పాత్రలు, అలాగే ఫిక్షన్.. ఈ మూడు ఉన్నాయి.–మా అమ్మగారు ఆడపిల్ల పుడితే బాగుంటుందని భావించారు. కానీ పుట్టలేదు. నాకే జడలు వేసి, గౌన్ వేసి పెంచారు. నా రెండో క్లాస్ వరకు నాకు జడలు ఉండేవి. జడలు అక్కడి నుంచి తీసుకున్నాను. దీని వెనుక కూడా చాలా ఎమోషన్ ఉంటుంది.-- ఇందులో ఉండే రెవల్యూషన్, ఆ పాత్రలను నేను పుట్టి పెరిగిన గోదావరిఖని ప్రాంతం నుంచి స్ఫూర్తి పొందినవి. ఆదిలాబాద్, గోదావరిఖని ప్రాంతాల మధ్యలో జరిగిన సంఘటనలు తీసుకున్నాను. నేను సికింద్రాబాద్ రైల్వే క్వార్టర్స్‌లో ఉన్నాను. ఆ పక్కన ఉండే బస్తీలో జరిగే కథలాగా డిజైన్ చేశాను. మా ఊర్లో నేను చూసిన సంఘటనలన్నీ మళ్లీ ఇక్కడ నాకు కనెక్ట్ అయ్యాయి.–'దసరా'ని ఒక మంచి డ్రామాగా చేయాలనేది నా ఉద్దేశం. కాకపోతే ప్రమోషనల్ కంటెంట్ చూసి అదొక 'కేజీఎఫ్'లా చాలా మాస్‌గా ఉంటుందని అనుకున్నారు. థియేటర్‌లోకి వెళ్లి చూసిన తర్వాత ప్యూర్ డ్రామా ఉంది. ఆ విషయంలో కొంచెం డిసప్పాయింట్ అయ్యారని నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. కాకపోతే రెండు రోజుల తర్వాత దానికి ట్యూన్ అయిపోయారు. సినిమా బ్లాక్‌బస్టర్ అయ్యింది. రికార్డ్స్ వచ్చాయి.–కాకపోతే అప్పుడు ఆడియన్స్ కోరుకునేది తీస్తే అది కమర్షియల్‌గా హై ఫీల్ అవుతారు కదా అని అనిపించి, అలా నాని గారి దగ్గరికి వెళ్లి ఈ ఆలోచన చెప్పాను. ఆడియన్స్ కోరుకునేది ఇవ్వాలని ఉద్దేశంతో ఇప్పుడు 'ప్యారడైజ్' తీసుకొస్తున్నాం.

# నేను ఓ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి చేశా



టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ రీఎంట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ మెప్పిస్తున్నాడు. ఇప్పటికే మనోజ్ విలన్ గా చేసిన మిరాయ్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న దాదాలోనూ మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది .ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా దాదా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా తాజాగా యాంకర్ గానూ అవతారమెత్తాడు మనోజ్. కార్తీ హీరోగా నటించిన 'సర్దార్ 2' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు ప్రమోషన్స్ లో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కూడా భాగమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల కార్తీ, ఎస్.జె సూర్యలతో స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా విషయాలతో పాటు తన పర్సనల్ లైఫ్ కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు మనోజ్ . ఇదేక్రమంలో కార్తీ సోదరుడు సూర్యతో తనకున్న అనుబంధాన్ని మంచు మనోజ్ షేర్ చేసుకున్నారు."నేను సూర్య అన్నని చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. నేను 9వ తరగతి వరకూ చెన్నైలో చదువుకున్నా. పదో తరగతి నుంచి తిరుపతిలో చదివా. కాలేజ్

# ఆ హీరోయిన్ నాకు నటనలో పోటీగా ఉండేది.. ఆమెలో ఫైర్ ఉంటుంది.. హీరో శ్రీకాంత్



టాలీవుడ్ హీరో శ్రీకాంత్ మేక తన కెరీర్, వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రేమకు నిర్వచనం అడిగినప్పుడు, ఆయన ఒకరికొకరు అండర్‌స్టాండింగ్, నమ్మకమే ముఖ్యమని చెప్పారు. తన భార్య ఊహతో ప్రేమ వివాహం గురించి మాట్లాడుతూ, ఆమె అందం, హీరోయిన్ హోదా, సంపద వంటి వాటికి ఆకర్షితుడిని కాలేదని స్పష్టం చేశారు. కట్నం లేదా ఆస్తుల గురించి తాను ఆలోచించలేదని, తన భార్య మెంటాలిటీ, సాఫ్ట్ నేచర్ నచ్చే తాను ఆమెను ప్రేమించానని అన్నారు. ఊహతో కలిసి నాలుగు సినిమాల్లో నటించడం వల్ల ఆమెను మరింత దగ్గరగా అర్థం చేసుకోగలిగానని తెలిపారు. శ్రీకాంత్ తన వంటల సరదాల గురించి కూడా ముచ్చటించారు. ఇంట్లో వంటగదిలోకి వెళ్లడం అరుదుగా ఉన్నప్పటికీ, స్నేహితులతో కలిసి కర్ణాటకలోని తన స్వస్థలం గంగావతిలో ఉన్న ఇంట్లో వంట కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. అప్పుడప్పుడు తన భార్య ఊహకు ఫోన్ చేసి పప్పుచారు, చికెన్ వంటి వంటకాల రెసిపీలు అడిగి చేసుకుంటానని వెల్లడించారు. వంటలో చేసిన ఒక విఫల ప్రయోగాన్ని గుర్తు చేసుకుంటూ, చికెన్‌లో వైన్ బదులు బకాడీ రమ్ వేయడం వల్ల వంట పాడుచేసుకున్నానని నవ్వుతూ చెప్పారు. ఆ వంట కంపు కంపుగా మారి, ఇంటి నిండా ఆ వాసన వచ్చేసిందని, అదొక చేదు అనుభవమని పేర్కొన్నారు.తనకు ఇష్టమైన దర్శకుల గురించి మాట్లాడుతూ, కె. రాఘవేంద్ర రావు, ఈ.వి.వి., ఎస్.వి. కృష్ణారెడ్డి, కృష్ణవంశీ, విశ్వనాథ్ వంటి దిగ్గజ దర్శకుల పేర్లను ప్రస్తావించారు. వీరందరూ ఇష్టమే అయినా,

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3 88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH 521151.